ప్రాథమిక వైద్యశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సందర్శించారు. ప్రాథమిక వైద్యశాలలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మండల స్థాయి అధికారులతో సమీక్ష జరిపారు. తరువాత కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఉండవలసిన వసతుల గురించి అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్శనలో డీఎంతఈ , డీఎంహెచ్ఓ, డీపీఎల్ఓ, ఏపీడీఓ, ఎంఆర్ఓ, మండల వైద్య అధికారిణి, కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

శనివారం | 17 ఆగస్టు 2024 | www.navatelangana.com

ప్రశంసా పత్రం అందుకున్న తోపాజీ అనంత కిషన్



నవతెలంగాణ-సంగారెడ్డి

సామాజిక సేవ కార్యక్రమాల్లో తమక ంటూ ప్రత్యేక చాటుకున్న వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక గుర్తింపు లభి ంచింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదగా, టీజీసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ క్రాంతి వల్లూరి, ఎస్పీ చెన్నూరి రూపేష్, అదన పు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురిల సమక్షంలో తోపాజి అనంత కిషన్ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. ఈ సేవ కార్యక్రమంలో సంఘం సభ్యులు యొక్క కృషి ఎంతగానో ఉందన్నారు. అవార్డు వల్ల మరింత బాధ్యత పెంచిందన్నారు. వేసవికాలంలో ఉచిత మంచినీటి సరఫరా చేయడం జరిగిం దన్నారు.వాసవి మా ఇల్లు కు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం



నవతెలంగాణ-తొగుట

క్రీడలతో శారీరక దారుఢ్యం, మనో ఉల్లాసం కలుగుతుందని ఎంపీటీసీ వేల్పుల స్వామి ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట గ్రామంలో 78 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడుదారులకి వెళ్లకుండా విద్యపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఉన్నతమైన విద్యను అభ్యసించి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని, చెడు వేసనాలకు దూరంగా ఉండి ముందుకు సాగాలని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, క్రమశిక్షణ, పట్టుదలతో చదుకొని శిఖరాలను అదిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నందారం వెంకటేష్ గౌడ్, నాయ కులు భీంరెడ్డీ ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో గణేష్ రెడ్డికి ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండలంలో జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అధికంగా పనులు చేపట్టిన పనులను చూసి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌ల చేతులపై ఉత్తమ ఎంపీడీఓగా అవార్డ్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గణేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సేవ చేయడం నా వంతు బాధ్యత అని అన్నారు. ఈ యొక్క అవార్డు ద్వారా మరింత బాధ్యత పెరిగినది అని అన్నారు. మండలంలో సిబ్బంది సహకారంతో పనులు చేశారని తెలిపారు. మండలంలోని అధికారులు సహకరించిన అందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ మహాదేవ్ ఆర్య తదితరులు ఉన్నారు.

1వ అంగన్వాడీ కేంద్రం హెల్పర్‌కు బెస్ట్ అవార్డు

- ప్రాజెక్ట్ లెవెల్ బెస్ట్ హెల్పర్ అవార్డు



నవతెలంగాణ-తొగుట

ప్రాజెక్ట్ లెవెల్ బెస్ట్ హెల్పర్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని వెంకట్రావు పేట 1వ అంగన్వాడీ కేంద్రం హెల్పర్ భాగ్య తెలిపారు. శుక్రవారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం స్వతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దుబ్బాక ప్రాజెక్టు లెవల్ బెస్ట్ హెల్పర్ అవార్డు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తీసు కోవడం సంతోషంగా ఉందన్నారు

సీఎం రేవంత్ చిత్ర పటానికి వినూత్న నిరసన



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం సభలో ఎమ్మెల్యే హరీశ్ రావు పై వ్యక్తిగత దూషణలు దిగినందుకు నిరసనగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి బ్రెష్‌తో పినయిల్ పోసి వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల సాయిరాం, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి, పట్టణ అధ్యక్షులు గరిపల్లి మహిపాల్ గౌడ్, నిమ్మ రజినీకాంత్ రెడ్డి , నారాయణ రావు పేట మండల అధ్యక్షులు ఆకుల సతీష్, పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు. .

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా, చుట్టూ పక్కల, జిల్లాలలో గత వారం రోజులుగా గ్రామ శివారులో తాళం వేసిన ఇంట్లో దొంగతనాలు జరుగుతున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎవరైనా ఇంటిని తాళం వేసి, వేరే గ్రామానికి వెళ్ళినట్లయితే మీ ఇంట్లోని డబ్బులు బంగారాన్ని పక్కవారింటో గానిఎక్కడైన జాగ్రత్త పరుచుకోవాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు వచ్చినట్లయితే సమాచారం, సహాయం కావాలన్నా కాల్ డయల్ 100, మర్కుక్ ఎస్ఐ నెం 8712667341 ,పోలీసు స్టేషన్ నం 8712667464 పోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

పాఠశాలకు మైక్ సెట్ అందించిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాక్ పూర్, పాఠశాలలో 2003-04 సంవత్స రంలో పదవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు. పాఠశాలకు మైక్ సెట్‌ను అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కొద్ది రోజుల క్రితం పూర్వ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు పాఠశాలలో మైక్ సెట్ లేకపోవడంతో పాఠశాలకు మైక్ సెట్ తమ బ్యాచ్ తరఫున అందజేస్తామని తెలిపి పాఠశాలకు మైక్ సెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి పూర్వ విద్యార్థులు భాస్కర్ రెడ్డి, కార్తీక్, శ్రీనివాస్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఛైర్మెన్ రాజమౌళిని కలిసిన హ్యూమన్ రైట్స్ ఛైర్మెన్ శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళిని వారి స్వగృహంలో శుక్రవారం యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ చైర్మన్ కటకం శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కటకం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమౌళిని మర్యాద పూర్వకంగా కలిసి మా కూతురు వివాహ ఆహ్వానం పత్రిక అందజేశానని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని నాయకుడు గజ్వేల్ ప్రజ్ఞపూర్ అభివృద్ధిలో క్రియా శీల పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు పొంది స్వచ్ఛ గజ్వేల్ ప్రజ్ఞపూర్ జాతీయ అవార్డు రావడానికి కృషి చేసిన రాజమౌళి పలువురికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ సీ సంతోష్, సామా శ్రీధర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విదేశీ విద్య నిధికి ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

- షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కవిత

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత సముదాయం కలెక్టరేట్ కార్యాలయం శుక్రవారం అంబేద్కర్ విదేశీ విద్యనిధి పథకం సంబందించి తెలంగాణా రాష్ట్ర మండలి ఎస్సీ కులాలకు చెందినా అర్హులైన విద్యార్థిని, విద్యార్థుల నుంచి ఉపకార వేతనములు కొరకు దరఖాస్తు చేసుకొనుటకు 2024 ఆగస్టు 14 నుంచి 2024 అక్టోబర్ 13 వరకు అవకాశం కల్పించామని అని సిద్దిపేట జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సి.హెచ్.కవిత ఒక ప్రకటనలో తెలియజేసారు. కావున అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఒక పత్రికా ప్రకటనలో కోరారు.

ఎంఆర్ఎఫ్ కార్మికులంతా ఏకమవ్వాలి..

- ఐక్య పోరాటాలను నిర్వహించాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు



నవతెలంగాణ-సదాశివపేట

ఎంఆర్ఎఫ్ కార్మికులంతా ఏకమవ్వాలని.. కార్మిక హక్కుల సంక్షేమానికి పోరాటాలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. సదాశి వపేట ప్రాంతంలోని ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మికుల సమా వేశాన్ని స్థానిక ఎస్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా కార్మిక హక్కులు, సంక్షేమం కోసం కార్మికులను ఐక్యం చేస్తూ సీఐటీయూ పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో కార్మికులకు గతేడాది చేసిన అగ్రిమెంట్లో మోసం జరిగిందన్నారు. ఈ పరిశ్రమలో తనను గెలిపించనప్పుడు రెండు వేతన ఒప్పం దాలు బ్రహ్మాండంగా నిర్వహించినట్టు చెప్పారు. అనేక విధానపరమైన అంశాలను సీఐటీయూ నాయకత్వంలో కార్మి కులకు సాధించి పెట్టిందన్నారు. వీడీఏను పెంచడం, దసరా సెలవు దినం, గ్రేడ్ చేంజ్‌లు, చారిత్రాత్మకమైన వేతన ఒప్ప ందం చేసిన చరిత్ర సీఐటీయూ సంఘానికే ఉందన్నారు. ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమం, వారి హక్కుల కోసం రాబోయే కాలంలో సీఐటీయూ నాయకత్వం అండగా నిలబ డుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్నదన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టా లు తయారు చేస్తున్నదన్నారు.8 గంటల స్థానంలో 12 గంటల పని విధానం అమలు జరిపే ప్రయత్నం జరుగు తుందన్నారు. మన పూర్వీకులు కొట్లాడి సాధించి పెట్టిన చట్టాలు ఇప్పుడు ఈ ప్రభుత్వం మొత్తం మార్చేస్తున్నద న్నారు. రాబోయే కాలంలో కార్మికులంతా ఐక్యమై ఐక్య పోరా టాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్, ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు,రాజు, కృష్ణమూర్తి, విజయవీర్, శ్రీనివాస్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ పరిధిలోని వివిధ వార్డుల్లో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇటీవలే మున్సిపాల్టీలో విలీనమైన హోతికేప్ గ్రామంలో శుక్రవారం ఉదయం పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి.. సిబ్బందికి దిశా దశా నిర్దేశం చేశారు. ఆయా వార్డులో పర్యటించి.. అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, రాజ్‌కుమార్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య హాస్టల్ విద్యార్థుల ఆందోళన

- పాఠశాల నిర్వహణ...విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం
- సెల్లార్లో విద్యార్థులకు భోజన శాల
- కార్పొరేట్ ప్రభుత్వ నిబంధనలను పట్టవా..?





నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

నాణ్యమైన భోజనం అందిస్తలేరని, ఉడికి ఉడకని అన్నం, నీళ్ల చారుతో తినలేక పోతున్నామని విద్యార్థులు బోరున ఏడ్చిన సంఘటన సిద్దిపేట పట్టణంలోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్ పాఠశాలలో శు క్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఓ విద్యార్థికి కడుపునొస్తుందని పేరెంటుకు ఫోన్ చేస్తే హాస్టల్ కు వచ్చిన పేరెంటుకు హాస్టల్ విద్యార్థులు మొర పెట్టుకోగా అతను మీడియాకు సమాచారం అందించాడు. జర్నలిస్టులు వెళ్ళగానే విద్యా ర్థులంతా బోరున ఏడుస్తూ అన్నం తినలేక పోతున్నామని ఉప్మా ఇడ్లీలలో పురుగులు వసు _న్నాయని, తినలేక పస్తులు ఉంటున్నామని సరైన సమయానికి టీ, స్నాక్స్, ఇవ్వడంలేదని విద్యార్థులు ఆవేదన చెందారు. ఈ తల్లిదండ్రులకు చెప్పుకోలేకపోతున్నామని ధైర్యం చేసి చెప్పిన, కంప్లైంట్ చేసిన ఆ విద్యార్థిని ప్రిన్సిపాల్ పాఠశాల సిబ్బంది టార్గెట్ చేస్తున్నారని, విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సాక్షాత్తు విలేకరులు తల్లిదండ్రుల ఎదుటనే విద్యార్థులను ప్రిన్సిపల్ జయ భయపెట్టే ప్రయత్నం చేశారు. తల్లిదండ్రులు విద్యార్థుల జీవితాల మెరుగు కొరకు కాయకష్టం చేసి లక్షల్లో ఫీజులు చెల్లించి కార్పొరేట్ పాఠశాలకు పంపితే మా పిల్లలకు అనారో గ్యాన్ని కల్పిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పొరేట్కు ప్రభుత్వ నిబంధనలు పట్టవా...?

అకాడమిక్ ప్రారంభమై రెండు నెలలు గడిచిన ఇంకా నిర్మాణంలోనే ఉన్న భవనానికి ప్రభుత్వం అనుమతులు ఉన్నా యా, ఉంటే ఎలా ఇచ్చారని పలు వురు ప్రశ్నిస్తున్నారు. చిన్నపాటి వ్యాపారా నికే సామా న్యులను సవాలక్ష నిబంధనలు అనుమతులు తీసుకో వాలంటారు. మరి కార్పొరేట్ శ్రీ చైతన్య పాఠశాల రెసిడెన్షియ ల్‌లకు ఎలాంటి నిబంధనలు వర్తించయా, సెల్లార్లు విద్యా ర్థులకు భోజనశాల ఏర్పాటుకు ఏ అధికారి అనుమతులు మంజూరు చేశారని పలువురు అనుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వేగంగా వాహనాలు వెళ్లే జాతీయ రహదారికి రెండు శ్రీ చైతన్య పాఠశాలలకు ప్రభుత్వం అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని పలు విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నారు

రూ.20వేల కోసం సొంత అన్నా వదినను కట్టేసి కొట్టిన తమ్ముడు

- సిద్దిపేటలో అమానవీయ సంఘటన
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట పట్టణంలో శుక్రవారం అమానవీయ సంఘటన చోటు చేసుకుంది. బాధితులు, వన్ టౌన్ సిఐ లక్ష్మీ బాబు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణంలోని కేసీఆర్ నగర్ కాలనీకి చెందిన దొంతర బోయిన పర్శరాములు తన స్వంత తమ్ముడు కనకయ్య వద్ద కొద్ది రోజుల క్రితం రూ.1.20 లక్షలను అవసరం నిమిత్తం అప్పుగా తీసుకుని, నాలుగు నెలల క్రితం లక్ష రూపాయలను తిరిగి తన తమ్ముడికి చెల్లించాడు. మిగతా డబ్బులతో పాటు, మిత్తి డబ్బులు తనకు చెల్లించాలని కోరుతూ కొద్ది రోజులుగా కనకయ్య తన అన్నపై ఒత్తిడి తెస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం కనకయ్య తన అన్న పర్శరాములును తన ఇంటికి నాసర్పురా కాలనికి పిలిపించి, స్థానిక కౌన్సిలర్ వద్ద మాట్లా డుకోవడానికి వెళ్లారు. అక్కడ ఇద్దరూ గోడవ పడడంతో అతను వీరిని బయట కు వెళ్లమనడంతో పర్శరాములు అతని భార్య తారాతో కలసి బయటకు వెళ్తున్న సమయంలో, కనకయ్య వీరిని తన భార్య, కోడుకు సహాయంతో అడ్డుకుని గల్లా పట్టుకని, అక్కడే ఉన్న హనుమాన్ దేవాలయ స్టీల్ రెయిలింగ్‌కు తాళ్లతో కట్టి వేశాడు. అనంతరం వారిని తిడుతూ, వారిని కొట్టారు. దీంతో అక్కడున్న పలు వురు ఆ దృశ్యాలను సెల్ ఫోన్లలో వీడియోలు తీయడంతో పాటు, వారిని బెదిరించడంతో, వారు కట్లు విప్పేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ లక్ష్మీబాబు తెలిపారు.

గంజాయి అమ్మినా సేవించినా కఠిన చర్యలు

- గంజాయి ముఠా అరెస్ట్, రిమాండ్



నవతెలంగాణ-కొమురవెల్లి

గంజాయి అమ్మినా సేవించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని చేర్యాల సీఐ ఎల్ శ్రీను హెచ్చరించారు. శుక్రవారం గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశారు. కొమురవెల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజు గౌడ్‌తో కలిసి చేర్యాల సీఐ ఎల్. శ్రీను విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురవెల్లి గ్రామ శివారులో గంజాయి సరఫరా జరుగుతున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు రైడ్ చేయడంతో ముగ్గురు యువకులు గంజాయి సేవిస్తూ పట్టుబట్టారని తెలిపారు. వారిని విచారించగా హైదరాబాద్‌కు చెందిన కంకణాల భరత్, కామారెడ్డికి చెందిన చిటిక నాగరాజు ఇద్దరు స్నేహితులని తెలిపారు. భరత్ కొంత కాలంగా కొమురవెల్లి వైన్స్ షాప్‌లో పనిచేస్తున్నాడని, నాగరాజు హైదరాబాద్‌లో పటేల్ పూరలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. నాగరాజుకు గంజాయి సేవించే అలవాటు ఉండడంతో కొమురవెల్లిలో ఉంటున్న భరత్ కుమార్ వద్దకు గంజాయి తీసుకొని వచ్చి గ్రామ శివారులో ఇద్దరు గంజాయి సేవిస్తున్నారని, వీరి వద్ద ఉన్న గంజాయిని కొందరు యువకులకు అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద కొమురవెల్లికి చెందిన దుర్గయ్య గంజాయిని కొనుగోలు చేశాడని, ముగ్గురు కలిసి కొమురవెల్లి గ్రామ శివారులో గంజాయి సేవిస్తున్నారని, ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 400 గ్రా.ల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, గంజాయి సేవించే వస్తువులను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. అమాయక యువకులను టార్గెట్ చేస్తూ ఈ ముఠా గంజాయి అలవాటు చేస్తున్నారన్నారు. యువకులు అప్రమత్తంగా ఉండాలని గంజాయి కదలికలపై ఎవరికైనా అనుమానం వచ్చినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.. గంజాయి అమ్మినా, సేవించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

21న సిద్దిపేట బంద్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ 21న భారత్ బంద్ పిలుపులో భాగంగా సిద్దిపేట బందుకు పిలుపు ఇచ్చినట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్యాదరి రామస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అంబేద్కర్ భవన్‌లో మాల ఉద్యోగ, యువజన, వివిధ సంఘాల సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పును నిరస స్తూ దేశవ్యాప్తంగా బందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల పిలుపుమేరకు సిద్దిపేట జిల్లా బందుకు పిలుపుని చ్చారన్నారు. అదే విధంగా గురువారం రాత్రి కొండపాక మండల పరిధిలో బాబా సాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని, ఆ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అది కేవలం మోడీ ప్రకటనగా భావిస్తూ, దళితులను విచ్ఛలనం చేస్తున్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూ, వర్గీకరణ విషయాన్ని సమర్థిస్తామని చెబుతున్న పార్టీలకు భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల సదర్ సంఘ నాయకులు, మాల ఉద్యోగ, మాల విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు, యువజన, దళిత ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, సీజనల్ వ్యాధులు, జ్వరంతో బాధపడుతూ వచ్చిన ప్రతి పేషెంట్‌కి రక్త పరీక్షలు చేయాలని వాటి రిపోర్టు వెంట వెంటనే నమోదు చేయాలని సూచించారు. తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అమర్ సింగ్ 50 పడకల ఆసుపత్రి నుంచి మరొక 20 పడకలు పెంచి 70 పడకల ఆసుపత్రిగా మార్చాలని కలెక్టర్ రాహుల్ రాజును కోరారు. డెంగ్యూ రోగాలపై సీరియస్‌గా జాగ్రత్త పడాలని డాక్టర్లతో కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ, వారి ఆరోగ్య వివరాలను, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి వారికి కావలసిన సదుపాయాలను కల్పించాలని, నాణ్యమైన వైద్యం అందించాలని, డ్యూటీలో ఉన్న డాక్టర్లకు కలెక్టర్ రాహుల్ రాజు సూచనలు చేశారు. ఆస్పత్రిని సందర్శించిన వారిలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి, తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అమర్ సింగ్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

సిద్దిపేటలో జూనియర్ డాక్టర్ల ర్యాలీ, నిరసన



నవతెలంగాణ-సిద్దిపేట

కోల్‌కత్తలోని మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్‌పై అత్యంత పాశవీకంగా అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. శు క్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద అమ్మాయిలపై జరుగుతున్న దాడులను నాటికల రూపంలో ప్రదర్శించారు. రాఖీ పండుగ సందర్భంగా మహిళా వైద్యులకు పెప్పర్ స్ప్రేలను కానుకగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ బాంగ్లాదేశ్, గాజాలో జరుగుతున్నా దారుణాలపై మాట్లాడే మేధావులు ఎందుకు మాట్లాడటం లేదని జూనియర్ డాక్టర్లు అగ్రహించారు. ప్రాణాలు కాపాడే డాక్టర్‌లకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలల్లో రెస్ట్ రూమ్స్, సెక్యూరిటీ లేదని ఇలా ఉంటే డాక్టర్‌లు ఎలా డ్యూటీలు చేయాలని ప్రశ్నించారు. ఘటన జరిగి ఇన్ని రోజులు అయినా సంఘాలు కానీ, మేధావులు, రాజకీయ నాయకులు, కనీసం ప్రజలు కూడా నోరు తెరవడం లేదని మండిపడ్డారు. అత్యంత పాశవీకంగా రేప్ చేసిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఆడపిల్లని ముట్టుకోవాలంటే భయం ఏర్పడేలా చట్టాలు తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్స్ అజయ్, ధరణి, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్టుకు విశేష స్పందన

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్ 70

మెదక్ జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో గ్రామ స్థాయి నుంచి నూతన ఆవిష్కరణలను వెలికి తీయడానికి ఏర్పాటు చేసిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్టుకు మంచి స్పందన రావడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ ప్రాజెక్టు గ్రామ స్థాయిలో విస్తరించేందుకు జిల్లా జిల్లా అధికారులు ఎంతో కృషి చేశారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శు క్రవారం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ప్రాజెక్టు, రాష్ట్ర వ్యాప్తంగా 560 పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 170కి పైగా ఆవిష్కరణలు ఎంపికయ్యాయని తెలిపారు. మెదక్ జిల్లాకు చెందిన 14 అప్లికేషన్‌లలో 09 మంది ఆవిష్కర్తలు రాష్ట్ర స్థాయిలో సెలెక్ట్ అయ్యారని అని వివరించారు. ఈ సెలెక్ట్ అయిన ఇన్నోవేటర్స్‌కి రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసా పత్రం అందించగా, ప్రతి ఒక్కరికీ 1000/-నగదు పురస్కారం జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అందించి ప్రోత్సహించామన్నారు. ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను ప్రజలు గుర్తించి పాల్గొనడం అనేది జిల్లా అభివృద్ధికి చాలా కీలకమన్నారు. ఎంపికైన ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడే విధంగా మారాలని ఆకాంక్షించారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని కానుకుంట గ్రామ ఎస్సీ కాలనీలో నూతన పోచమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం మండల తాజా మాజీ ప్రజా ప్రతిని ధులు హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథుల ుగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మెన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై.. పోచమ్మ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ముందుముందు కూడా సిజీఆర్ ట్రస్టు ద్వారా గ్రామాల్లో ఆలయ నిర్మాణలకు ప్రత్యేక కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం పోచమ్మ ఆలయ నిర్మాణానికి సిజీఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు.కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, సందీప్‌గౌడ్, గోవర్ధన్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్ ఎర్రోళ్ల శంకర్, యాదగిరి, వెంకటేష్, రమేష్, పోతురాజు పోచయ్య, పోతరాజు శంకరయ్య, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే క్షయ వ్యాధి నివారణ

- టీబి అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ప్రోగ్రాం సిద్దిపేట జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్



నవతెలంగాణ -నంగునూరు

అవగాహనతోనే క్షయ వ్యాధిని నివారించవచ్చని టీబీ అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ప్రోగ్రాం సిద్దిపేట జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నంగునూరు మండలము రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పాలమాకుల సబ్ సెంటర్‌ను సందర్శించి చేయ నివారణపై స్థానిక సిబ్బందితో మాట్లాడారు. వ్యాధిగ్రస్తులకు మందులు ఇస్తున్న విధానం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను చులకన చేయకుండా మానవత్వంతో చూస్తూ వ్యాధి తగ్గేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. క్షయను ప్రైమరీ దశలోనే గుర్తించినట్లయితే వ్యాధిని నివారించవచ్చన్నారు. ఈ సందర్భంగా వ్యాధి నిర్ధారణకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా వివరించారు . క్షయ నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని వ్యాధిని గుర్తించడంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాలను సందర్శించి వ్యాధి గ్రస్తులకు పలు సూచనలు చేశారు. వారానికి మించి ఎడతెరిపి లేని దగ్గు, సాయంత్రం జ్వరం వచ్చి ఉదయం తగ్గిపోవడం, ఆకలి మందగించడం, బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉంటే తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ శివ కిషోర్ రెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది ఆయా సబ్ సెంటర్ ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

మంత్రి దామోదరకు విన్నవించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు పటా న్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి నియోజకవర్గంలో చేపడు తున్న అభివృద్ధి పనులను వివరించారు. ప్రధా నంగా మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధ లు కేటాయించాలని కోరారు. పటాన్‌చెరు పట్ట ణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసా గుతున్నాయని తెలి పారు. నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సంగారెడ్డి

2

శనివారం | 17 ఆగస్టు 2024 | www.navatelangana.com

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని ఖానాపూర్(కె) గ్రామానికి చెందిన కుర్మ సాయిలు కుమారుడు రజినీకాంత్ వివాహం కామారెడ్డి జిల్లా మండల కేంద్రమైన పిట్లంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణ ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి తన కూతురు శ్రేయ రెడ్డితో కలిసి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు తాజా మాజీ ఉపసర్పంచ్ ప్రబ స, యువ నాయకులు ప్రశాంత్ సాగర్, శ్రీనివాస్ సాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నేడు(శనివారం) స్థానిక రైతు వేదిక వద్ద కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్టు తహసీల్దార్ బిక్షపతి తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. లబ్దిదారులకు చెక్కులు అందజేస్తారన్నారు.



నిల్వ ఉన్న నీటిని ఉపయోగించొద్దు

నవతెలంగాణ-సదాశివపేట

నిల్వ ఉన్న నీటిని ప్రజలు ఉపయోగించొద్దని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దాపూర్ గ్రామంలోని పలు వార్డులు తిరుగుతూ.. నిల్వ ఉన్న నీటిని వాడొద్దని ప్రజలకు సూచించారు. వారంలో ప్రతీ శుక్రవారం ఇంట్లోని ట్యాంకులను, నీటి కుళాయిలను శుభ్రం చేసిన తర్వాత, నీటి ని నిల్వ చేసి వాడుకోవాలన్నారు. అదే విధంగా గ్రామంలో ప్రతి రోజు చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచా యతీ సెక్రెటరీ పాపయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ స్రవంతి భాస్కర్, ఫీల్డ్ అసిసె ంట్ వరలక్ష్మి, సిఆర్పి రాజేశ్వర్,ఆశా వర్కర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాల కూల్చివేత

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఊట్ల గ్రామపంచాయతీ పరిధిలో గల అక్రమ నిర్మాణాలను అధికారులు శుక్రవారం కూల్చి వేశారు. 616 సర్వే నెంబరులో అక్రమ వెంచర్ ప్రహరీ గోడల నిర్మాణం జరిగడంతో.. సదరు అక్రమ నిర్మాణా లను గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ బృందం ఆధ్వర్యంలో కూల్చివేశారు.



క్రీడా మైదానంలో సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ క్రీడా మైదానంలో క్రీడాకారులకు సౌక ర్యాలు కల్పించాలని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షులు రాహుల్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూత్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్టేడియ ంలో క్రీడా వసతులు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆడుకో వడానికి సరైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతు న్నారన్నారు. అంతేకాకుండా వర్షాకాలం నేపథ్యంలో గ్రౌండ్‌లో పెరిగిన గడ్డిని తీయించాలన్నారు. అదేవిధంగా ఉదయం వచ్చే వారికి జిమ్ పరికరాలు అందు బాటులో ఉంచాలని, ప్రత్యేక స్పోర్ట్స్ క్లబ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు ప్రేమ్, రఘు, జైరామ్ రెడ్డి, అఖిల్ పాల్గొన్నారు.



మాదారంలో సరస్వతి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ లక్ష ఇరవై వేల రూపాయల సొంత నిధులతో ఏర్పాటుచేసిన సరస్వతి విగ్రహాన్ని గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల బృందం మధ్యన శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక పరమైన కార్యక్రమాలకు సమిష్టి కృషి ఎంతైనా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదారం గణేష్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, పలువురు యువ నేతలు పాల్గొన్నారు.



యూత్ అధ్యక్షులుగా గెలిపించండి

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్ష ఎన్నికల్లో తనకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పోటీలో నిలిచిన గాండ్ల సంగమేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని.. తనను యూత్ మండలాధ్యక్షులుగా గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. కాబట్టి తనకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

నవతెలంగాణ-కోహిర్



సంగారెడ్డి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాల విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వ హించాలని సీఐటీయూ నాయకులు తుల్జారాం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదన్నారు. పలు చోట్ల విద్యా ర్థులు జ్వరాల బారిన కూడా పడ్డారన్నారు. కాబట్టి కలెక్టర్, జోనల్ ఆఫీసర్, జిల్లా వైద్యాధికారి పర్యవేక్షణలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలన్నారు.

గ్యాస్ గోదాం భవనాన్ని తరలించండి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వినతి

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలో జనావాసాల మధ్య గల ప్రభుత్వ హెచ్‌పీ గ్యాస్ గోదాం భవనాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి విన్నవించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భేటీ అయ్యారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్‌చెరు పట్టణంలో గ్యాస్ గోదాం భవనం వరకు విస్తరణ జరుగుతుందని, దాంతో పాటు గోదాం పక్కనే గల పాత తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు కాబోతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిత్యం వందలాదిమంది ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తార ని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మండల పరిధిలోని రామేశ్వరం బండ శివారులో గ్యాస్ గోదాంకి స్థలాన్ని కేటా యించి తరలించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి సూచనల మేరకు..



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను కలిసి ప్రతిపాదన అందజేశారు.

రేషన్ డీలర్ల రాష్ట్ర మహాసభలకు హాజరు కండి

రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27న పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించ తలపెట్టిన రేషన్ డీలర్ల రాష్ట్ర మహా సభల సదస్సుకు హాజరు కావాలని కోరుతూ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా



నవతెలంగాణ-జహీరాబాద్

పార్టీ నాయకులు ఏ కార్యక్రమాలు చేపట్టినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని.. వారికి అండగా నిలుస్తానని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మెన్ అల్లాడి నర్సింలు, వ్యాపారవేత్త అనిల్ జాజులు నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్ర వ్యాపార దుకాణ సముదాయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా(హెూమం) కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంత రం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. వస్త్ర వ్యాపార రంగంలో అల్లాడి కుటుంబం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందన్నారు. నూతనంగా ప్రారంభించనున్న ఈ వస్త్ర వ్యాపార దుకాణంలో కూడా అన్ని వర్గాలకు అందు బాటులో ఉండే విధంగా నాణ్యమైన వస్త్రాలను సరఫరా చేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయకుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పార్టీ ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, మున్సిపల్ మాజీ చైర్మెన్ ముత్యాల చందు, కేతకీ ఆలయ మాజీ చైర్మెన్ నర్సింహ గౌడ్, అల్లాడి వంశీ, అల్లాడి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- టీపీసీసీ కార్యదర్శి తుపాజీ అనంత కిషన్
- కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సంగారెడ్డి



మాజీ మంత్రి కేటీఆర్ మహిళలను కించపరిచేలా మాట్లాడారని.. వెంటనే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పా లని టీపీసీసీ కార్యదర్శి తోపాజి అనంత కిషన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి పట్టణం కొత్త బస్టాండ్ వద్ద శుక్రవారం కేటీఆర్ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సంద ర్భంగా అనంత కిషన్ మాట్లాడుతూ.. ప్రజా అవసరాల నిమిత్తం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో గవర్నమెంట్ ఏర్పాటు చేయగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొట్టమొదటగా అమలు చేసింది ఉచిత బస్సు ప్రయాణ పథకం అన్నారు. అమలు చేసిన నాటి నుంచి నేటి వరకు ఈ పథకం జయప్రదంగా సాగుతున్నదన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా ఏ మూల నుంచి ఎక్కడికి వెళ్ళినా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారన్నారు. మహి ళలందరూ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొని కాంగ్రెస్ ప్రభు త్వాన్ని అభినందిస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక బీ ఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి కల్వకుంట తారక రామారావు అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా మహిళలు బస్సులో కూర్చుని కూరగాయలు కోసుకుంటున్నారని, బస్సుల్లో డాన్సులు చేస్తున్నారని హేళనగా మాట్లాడడం సరికాదన్నారు. కేటీఆర్ తన మాట లను వెంటనే వెనక్కి తీసుకోవాలని.. మహిళా లోకా న్ని బహిరంగ క్షమాపణ అడగాలని డిమాండ్ చేశారు.కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు జార్జ్, యూత్ కాంగ్రెస్ నాయ కులు కూన సంతోష్, మహిళా నాయకులు అనసూ య, జ్యో తి, వాణి, బొంగుల రవి, కౌన్సిలర్లు నాగరాజు, వెం కట్ రా జు, నాయకులు, ప్రభు, శ్రీనివాస్,తులసీదాస్, సునీ ల్, ఆరి ఫ్, శాంతికుమార్, బాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఆర్ భూసేకరణ వెంటనే ఆపాలి

- భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-కొండాపూర్



మండలంలోని గిర్మాపూర్ గ్రామంలో ట్రిబుల్ ఆర్ కోసం చేపడుతున్న భూ సేకరణను వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. భూ సేకరణ ఆపాలని జిల్లా రైతు సంఘాల ఆధ్వ ర్యంలో పట్లోళ్ల మల్లేశం అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ రోడ్డు అలాట్మెంట్‌ను మార్చాలన్నారు. తప్ప నిసరిగా తీసుకోవాల్సిన అవసరం వస్తే భూసేకరణ 2013 చట్ట ప్రకారం రైతులకు న్యాయం చేయాలన్నారు. ఆ రోడ్డుకు పక్కనే 100 మీటర్ల దూరంలో ప్రభుత్వ భూమి ఉన్నదని.. అది ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కొకపేట ప్రభుత్వ భూమి రూ.100కోట్ల70 లక్షలకు విక్ర యించారన్నారు. కానీ రెండుసార్లు పంటలు పండే సారవ ంతమైన నేలలో రోడ్డు వేయడం సరికాదన్నారు. అన్నం పెట్టే రాజుకు సున్నం పెట్టే ప్రభుత్వాలు అంటూ విమర్శించారు. రెండు పంటలు పండే భూములను బలవంతంగా గుంజు కుంటూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతుల ఇష్టం లేకుండా సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా నష్టప రిహారం చెల్లించాలన్నారు. భూమికి భూమి ఇవ్వాలని భూ ములు కోల్పోతున్న ప్రతి రైతు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, 600 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలోమంజీరా రైతు సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, నరసింహారెడ్డి, బుచ్చిరెడ్డి, రామకృ ష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జయరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, రాష్ట్ర రైతు సంఘం నా యకులు విష్ణువర్ధన్ రెడ్డి, తాజా మాజా సర్పంచ్ మల్లేశం, రమేష్,రాములు,ఇందిరమ్మ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లు పూర్తి చేసి అర్హులకు కేటాయించాలి



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని అలియాబాద్ గ్రామ పరిధిలో వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెం టనే పూర్తి చేసి.. అర్హులకు కేటాయించాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర, టీజేఎస్ యువజన సమితి అధ్యక్షులు పాండు డిమాండ్ చేశారు. ఈ మేరకు డబుల్ బెడ్ రూం ఇండ్లను శుక్రవారం పరిశీలిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు మంజూరు చేయక అనేక ఇండ్లు ఇంకా అసం పూర్తిగా ఉన్నాయన్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం స్థానిక అలియబాద్ గ్రామ భూ నిర్వాసితులతో పాటు కొండాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనేకమంది దరఖాస్తు చేసుకుని.. ఏండ్లుగా ఎదురుచూసు న్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా అలియాబాద్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబు ల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు మంజూరు చేసి పూర్తి చేసి.. అర్హులకు అందించాలన్నారు. ఇందుకు జిల్లా మంత్రి, కలెక్టర్ చొరువ తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అడివయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవం

నవతెలంగాణ-సదాశివపేట

శ్రీ సరస్వతీ శిశు మందిర్ సదాశివపేట పాఠశాల వారు సామూజిక వరలక్ష్మి వ్రత మహోత్సవ కార్యక్రమాన్ని కన్యక ాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అపర్ణ శివరాజ్ పాటిల్ (ము న్సిపల్ చైర్ పర్సన్) చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరిగి ంది. అలాగే కవిత శ్రీనివాస్ ప్రాతశాల కార్యదర్శి, వినోదిని సాయిరాంజ్, తాటికొండ లక్ష్మీ వైద్యనాద్(ఉపాధ్యాయులు), తంగడపల్లి లక్ష్మణ్, శ్రీ ప్రవీణ్, పాఠశాల ప్రధానాచార్యులు తమ్మలి సంగమేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపర్ణ



పాటిల్ మాట్లాడుతూ.. సరస్వతీ శిశు మందిరాలు సంస్కృ తి నిలయాలని.. ఇలాంటి కార్యక్రమాలు కేవలం శిశుమం ది ర్లో జరగడం చాలా గొప్ప విషయన్నారు. ఈ కార్యక్రమంలో 40మంది మాతృమూర్తులు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు.

అమలు కాని హామీలిచ్చి గద్దనెక్కిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



అమలు కాని హామీ ఇచ్చి కాంగ్రెస్ గద్దనెక్కింది అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మె ల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లు ప్రెస్‌మీట్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికా వెళ్లి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి చిప్పు పోయిందని.. అందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశం లోని ఏ రాష్ట్రాల సీఎం కూడా రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష మాట్లాడరు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భాష మార్చు కోవాలని హితవు పలికారు. అలవి కాని హామీ ఇచ్చి కాంగ్రె స్ గద్దెనెక్కిందన్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెడతారన్న భయంతో తూతూ మంత్రంగా రైతు రుణమాఫీ చేశారన్నారు. హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాద న్నారు.6 గ్యారం టీలు అమలు చేస్తే రాజీనామా చేస్తానని.. ఇదే సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్ విసిరారు అని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల్లో ఏది కూడా సరిగ్గా అమలు చేయలేదని అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. అసెంబ్లీలో కూడా రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత క్రమశిక్షణ లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రులు ఇష్టాను సారంగా అసెంబ్లీలో వ్యవహరిస్తున్నార న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు ఆగ్రహంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని గ్రామాల్లో పర్యటిస్తే అడు క్కోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటివరకు రైతుబంధు లేదు కౌలు రైతులకు ఇస్తామన్న డబ్బులు ఇప్పటికి లేదు అని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేస్తున్నదన్నారు.ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రజ ల పక్షాన నిలబడి పోరాటం చేస్తావ న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, శివకుమార్, జీవి శ్రీనివాసరావు, జలంధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా షెట్కార్ సోదరుల జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఈనెల 8న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ పుట్టినరోజు కాగా నాడు ఆయన అందుబాటులో లేకపోవడంతో.. శుక్రవారం రోజున ఆయన సోదరుడు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెటా ్కర్ పుట్టినరోజు కావడంతో ఇద్దరి జన్మదిన వేడుకలను ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ర రవి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా.. నగేష్ షెట్కార్ పాల్గొని ప్రా రంభించారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ చైర్మెన్ ఆన ంద్ స్వరూప్ షెట్కార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, కౌన్సిలర్ వివేకా నంద మహేం దర్, మల్లి కార్జున్ పటేల్, సూత్తన్ షెట్, బియా స్ వీర్‌శెట్టి, మాజీ ఇం చార్జి సర్పంచ్ గంగయ్య స్వామి, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్,ప్యాక్స్‌డైరెక్టర్ బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఎంపీ సురేష్ షెట్కార్, నగేష్ సెట్కార్‌లతో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కేక్‌కట్ చేసి తినిపిం చారు. స్థా నిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-కల్హేర్

నాగేష్ షెట్కార్ పుట్టినరోజు వేడుకల్లో నిజాంపేట, కల్హేర్ మండలాల్లోని మీర్ఖాన్‌పేట, బాచేపల్లి, రామ్‌రెడ్డి పేట, నిజాంపేట, కల్హేర్, మాసాన్పల్లి తదితర గ్రామాల పార్టీ కార్య కర్తలు, నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాలొ న్నారు. నగేష్ సెట్కార్‌ను శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ కారంగుల మాణిక్యం, పార్టీ సీనియర్ నాయకులు బేగ రి జైలు, బేగరి ఆనందం, గ్రామ యువ నాయకులు రాజు గౌడ్,నర్సింహులు, బాబా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధమైన అనైతిక చర్య

- మాల మహానాడు ఆందోల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్

నవతెలంగాణ-జోగిపేట



ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధమైన అనైతిక చర్య అని అందోల్ మండల మాల మహానాడు అధ్యక్షులు తాలూకా లక్ష్మణ్ అన్నారు. మాలమహానాడు అందోల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జోగిపేటలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిమి లేయర్ విధానంలో ఎస్సీలను విడదీసి ఎస్సీ రిజర్వేషన్‌లను ఎత్తివేసే ప్రయత్నమే బీజేపీ పన్నిన తతంగం అని.. దీన్ని మాలమహానాడు తీవ్రంగా ఖండిస్తున్న దన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని మందకృష్ణ తన రాజకీయ స్వలాభం కోసం.. బీజేపీకి తాకట్టు పెటడం సరికాదన్నారు. దళితులు ఐకమ త్యంగా వుండి రాజ్యాధికారం దిశలో ప్రయనిద్దా మన్నారు. ఈనెల 21న మాల మహానాడు జాతీయ కమిటీ పిలుపు మేరకు భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ తీర్పు వల్ల దళిత సమాజానికి ఎంత అన్యాయం అనే అంశం మీద చర్చించి నట్టు చెప్పారు. ఎస్సీ వర్గీకరణ వల్ల దళిత సమాజాన్ని విడదీసి రిజర్వేషన్లను ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీనభాంధవ్, ఆందోల్ మల్లేశం, కరుణాకర్, జంగం మహేశ్, మొగులయ్య, రవి కుమార్, దుర్గయ్య, బేగరి నాగేష్,పరిపూర్ణ పోచయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విద్యాజ్యోతి పథకం అభినందనీయం

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి పథకం ద్వారా విద్యారు లకు స్కాలర్షిప్లను అందజేయడం ఎంతో హర్షించేదగ్గ విషయమని కొత్తూరు బి మాజీసర్పంచ్ జగన్మో హన్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కెనెరా బ్యాంక్ మేనేజర్ తుల్జారామ్ ఆధ్వర్యంలో.. ఉత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థులకు ఆ పథక ం ద్వారా ప్రశంసాల పత్రాలతో పాటు నగదును పంపిణీ చేశారు. సీఎస్ఆర్ ప్రోగ్రాం కింద కెనరా బ్యాంకు వారు ప్రోత్సాహకాలతో పాటు పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి గ్రామ పంచాయతీల నిర్వహణకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కెనరా బ్యాంక్ మేనేజర్ తుల్జారం మాట్లాడుతూ.. సీఎస్ఆర్ ప్రోగ్రామ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రోత్సహి ంచేందుకు తమ యజమాన్యం ఆదేశం మేరకు పలు కార్యక్రమాలను నిర్వహి స్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌని నర్సింలు, ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాలిపోయిన కలలు

ఆ చేత్తో ఎన్ని మందులు
రాసుంటావో..
ఆ చెవులతో ఎన్ని గుండె చప్పుళ్ళ
వింటుంటావో..
ఆ కళ్ళతో ఎంత మంది రోగుల్ని
ప్రేమగా చూసుంటావో..
మదమెక్కిన మృగాలకు
వీటితో పనుండది తల్లి..
నలిగిన నీ తెల్ల కోటు మీద
ఆనవాళ్లు కనిపిస్తూనే ఉన్నాయి
పగిలిన నీ స్టెతస్కోపు నుండి
ఆర్త నాదాలు వినిపిస్తూనే
ఉన్నాయి...
నీ కలలు ఒక్కోటి రాలిపోతుంటే
నీ కన్నీరు ఎంతగా
ఉప్పొంగిందో..
నీ గాయాలు
ప్రపంచం మీద ఉమ్మేస్తుంటే
వికృతమైన పాపాన్ని చూసి
విశ్వం తలదించుకుంటుంది..
మరోసారి
మానవత్వం తన్ను తాను
బహిష్కరించుకుంటుంది
(కలకత్తాలో వైద్యులు పై జరిగిన
అమానుష సంఘటనను
నిరసిస్తూ)



- డాక్టర్ శంకర్ బాబు, ప్రభుత్వ వైద్యులు..

పండ్ల తోటల పెంపకంలో అధిక లాభాలు

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు



నవతెలంగాణ-కొల్చారం

పండ్ల తోటల పెంపకంలో అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్చారంతోపాటు, వెంకటాపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ ద్వారా పెంచుతున్న పండ్ల తోటల పెంపకాన్ని, వన నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వన చేపట్టిన హరితహారం మొక్కల పెంపకం, సంరక్షణ బాధ్యతగా చేపట్టాలని సూచించారు. అలాగే వ్యవసాయ అనుబంధ రైతులు పండ్ల తోటల పెంపకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మహిపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ సుదర్శన్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు అంజయ్య, లక్ష్మి, రైతులు చౌరి, నాగభూషణం పాల్గొన్నారు.

అభివృద్ధిలో పేటను ముందుంచుతా



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

నియోజకవర్గం అభివృద్ధిలో చిన్న శంకరంపేటను ముందు వరసలో ఉంచుతానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. మున్నూరు కాపు సంఘం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డిఇ,ఏ ఈ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, రాజిరెడ్డి, గంగా నరేందర్, అరుణ ప్రభాకర్, సురేందర్, లక్ష్మీనారాయణ, గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకులప్రవేం కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల పరిధిలోని టింకటి గ్రామానికి చెందిన అశోక్‌కు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రేయ రెడ్డి, కోణం అంజయ్య, విట్టల్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి

- మైనార్టీ అధ్యక్షులు మసూద్ అలీ



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ మసూద్ అలీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర రైతులందరూ రుణపడి ఉంటారన్నారు. రాష్ట్ర రైతులందరూ సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో మావురం రాజు



నవతెలంగాణ-నిజాంపేట

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలు జరుగుతున్న తరుణంలో నిజాంపేట గ్రామానికి చెందిన మావురం రాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నామినేషన్ వేసి బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కష్టపడి పార్టీ కోసం పని చేస్తానన్నారు. మండల కేంద్రంలోనే ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చిన దగ్గరుండి అందరికీ అందుబాటులో ఉండి పనిచేస్తానని అధిష్టానం ఏది చెప్పినా శిరసా వహించి పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు. తన తండ్రి మాదిరిగానే తాను కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, హనుమంతరావు, ఆదేశానుసారం నడుచుకుంటానన్నారు. విత్‌ఐవైసియాప్ యందు క్రమ సంఖ్య రెండుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వర్గీకరణ తర్వాతే డీఎస్సీ నియామకాలు చేపట్టాలి

- ప్రస్తుతం నోటిఫికేషన్లకు ఎస్సీ రిజర్వేషన్ వర్తింపజేయాలి



నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ రాష్ట్రంలో పలు రకాల నోటిఫికేషన్ల ద్వారా రిక్రూట్మెంట్ పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అనంతరం చేపట్టె ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు ఎస్సీ వర్గీకరణను అమలుచేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హరిప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆగస్టు 1వ తేదీన ఎస్సీ వర్గీకరణను తమ రాష్ట్రాల్లో అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపిన విషయం విధితమే. తదనంతరం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తమ ప్రభుత్వమే మొదటగా అమలు చేస్తామని, అవసరమైతే స్పెషల్ ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన విషయం విధితమే. ఎస్సీ వర్గీకరణతో ప్రస్తుత నోటిఫికేషన్‌లలో పరీక్షలు రాసిన మాదిగ బిడ్డలకి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి మాదిగ బిడ్డలకి న్యాయం చేయాలని టీఎస్ ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు బాలసాయి హరిప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

నవతెలంగాణ దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షమే

- మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అలీ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలో నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తుందని మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అలీ అభిప్రాయపడ్డారు. నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనునిత్యం ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం ముందుకు తీసుకురావడంలో స్పందిస్తుందన్నారు. డ్రగ్స్ గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ, ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తుందన్నారు. నిజాలను నిజమైన వార్తలు గానే ప్రచురణ చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు కార్యక్రమాలను నిజాయితీగా ప్రజల్లోకి సమాచార రూపంలో నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తుందన్నారు. నవతెలంగాణ వంటి పత్రికల వల్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు పత్రిక యాజమాన్యం ఎవరికి తలొగ్గకుండా ప్రజలకు నిజాలను చూపించి పత్రికలపై గౌరవం పెంచిందన్నారు.


సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల గోస తీరేది ఎన్నడో



నవతెలంగాణ-తూప్రాన్

చెట్లతిమ్మాయిపల్లి గ్రామంలో గత ప్రభుత్వం హాయంలో పలు రకాల అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక గోసపడుతున్నామని తాజా మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం పరిపాలనలో పనిచేసిన అభివృద్ధి పనులకు ఇప్పటివరకు ఎలాంటి బిల్లులు రాలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్య ధోరణి పుణ్యమే ప్రస్తుత సర్పంచుల ఘోష అని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో పోతుందని, ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలు స్పందించి,సర్పంచుల పక్షాన ఆలోచన చేసి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షులు తిమ్మాయపల్లి గ్రామ మాజీ సర్పంచి కరెంటు మోహన్ రాథోడ్ ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

పెట్రోల్ టు ఎలక్ట్రిక్ వెహికిల్



నవతెలంగాణ-తూప్రాన్

బండి మారిస్తే బ్రతుకు మారుతుంది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఎలక్ట్రిక్ వాహనాల ప్రచారం విద్యుత్ వాహనాలు వాడితే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చును. ప్రస్తుత సమాజంలో పెట్రోల్ రేట్లు పెరగడంతో సామాన్య ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూస్తున్నారు. బండి మారిస్తే బ్రతుకు మారుతుందంటున్నారు. చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్న మధ్యతరగతి కుటుంబాలు రోజువారి ఖర్చులు పెరగడంతో పాటు పెట్రోల్ చార్జీలు ఎక్కువ అవ్వడంతో నెలవారి సంపాదనలో కుటుంబ ఆదాయం కోసం చాలామంది ఎలక్ట్రిక్ వాహనాల వైపు కన్నేశారు. ప్రస్తుతం మార్కెటింగ్‌లో ఎలక్ట్రిక్ కార్లు, ఎలక్ట్రిక్ బైకులు, ఎలక్ట్రిక్ స్కూటీలు మొదలుకొని రకరకాల ఎలక్ట్రిక్ వాహనాలను మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు మార్కెట్లోకి కొత్త కొత్త మోడల్స్‌ను తీసుకొస్తున్నాయి. ప్రతిరోజు 10 రూపాయల కరెంటు ఛార్జ్ ఖర్చుతో 100 కిలోమీటర్ల ప్రయాణం చేస్తామంటున్నారు. ప్రస్తుత మార్కెట్లో ఈ బైక్ ఎలక్ట్రిక్ బైక్ వాహనాలు చైన్ సిస్టమ్ పద్ధతిలో ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి. ఈ బైక్ ఎలక్ట్రిక్ వాహనాలను కొనేవారికి కంపెనీలు, షోరూమ్‌ల నుంచి వినియోగదారులకు పలు రకాల ఆఫర్లను కూడా ప్రకటిస్తున్నారు. ఈ బైక్ ఎలక్ట్రిక్ వాహనాలను కొనాలనుకునే ఆసక్తి కలిగిన వారు 7013534701, 9553889114, 9948606568, 9959206179 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవలెను.

ఆశావహులలో నిర్వేదం

- స్థానికపోరుకు రిజర్వేషన్లు యథాతథం
- మాజీ సర్పంచుల్లో సంతోషం

తమ గ్రామాలకు సర్పంచులుగా ప్రాతినిధ్యం వహించాలనుకున్న కొంతమంది ఆశావహులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు యాదతథంగా ఉంటాయని ప్రభుత్వం ప్రకటించడంతో ఆశావాహ అభ్యర్థుల్లో తీవ్ర నిర్వేదం ఏర్పడింది. ప్రభుత్వం రోస్టర్ విధానం పాటించకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అన్యాయమంటూ ఆవేదనకు గురవుతున్న పరిస్థితి గ్రామాల్లో నెలకొంది.



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

సొంత గ్రామాలకు సర్పంచ్ గా ఎన్నికై సేవ చేద్దామని అనుకున్న ఆశావులకు నిరాశ మిగిలింది. గతంలో ఉన్న రిజర్వేషన్లను తప్పనిసరిగా మారుస్తారని తమకు అవకాశం ఉంటుందని ఎదురుచూసిన నేతల ఆశలు అడియాశలు అయ్యాయి. గత వారంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలపై సమీక్ష నిర్వహించి రిజర్వేషన్లు యధాతథంగా కొనసాగుతాయని, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ప్రకటించడంతో గ్రామాల్లో స్థానిక పోరుపై నాయకులలో చర్చ మొదలైంది. సీఎం స్వయంగా నిర్ణయం చెప్పడంపై కొత్తగా ప్రజాప్రతిదులుగా ఎన్నికలకు వెల్దామనుకున్న వారి కళ కలగానే మిగిలిన పరిస్థితి ఏర్పడింది.

గతంలో ఇలా

పెద్ద శంకరంపేట మండల పరిధిలో 27 గ్రామ పంచాయతీలు ఉండగా 2018లో గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికలలో భాగంగా ఆరు గ్రామ పంచాయతీలో రిజర్వేషన్ ప్రకారం నాలుగు ఎస్ సి రిజర్వేషన్ రెండు ఎస్టీ రిజర్వేషన్ కేటాయించారు.11 మహిళా రిజర్వేషన్ పది ఓపెన్ కేటగిరిగా నిర్ధారించారు.

కొత్త వారిలో అసహనం

స్థానిక ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వచ్చిన సందర్భంలోపార్టీ పెద్దలను ఒప్పించి పోటీలో నిలిచేందుకు ఆసక్తిగా ఉన్న కొందరు నాయకులు గత కొన్ని నెలలు నుంచి ప్రయత్నం చేస్తున్నారు. సీఎం సమీక్షలో వెలువరించిన నిర్ణయంతో ఒక్కసారిగా నిర్వేదానికి లోనయ్యారు. గతంలో అవకాశం రాక ఇప్పుడు అవకాశం లేకపోవడంతో మళ్లీ ఐదు సంవత్సరాల కాలం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొనడంతో తీవ్ర ఆసహనానికి గురైనట్లు తెలుస్తుంది. ఏదైనా మార్పులు జరిగి రిజర్వేషన్లు మారితే బాగుండు అనుకుంటున్నారు.

మాజీ సర్పంచుల్లో కొత్త ఆశలు

రిజర్వేషన్లు యధాతధంగా ఉండే అవకాశం ఉంటాయన్న వార్తలు రావడంతో కొన్ని గ్రామాలలో మాజీ సర్పంచులు మళ్లీ అవకాశం వస్తుందన్న ఆశలతో ఉన్నారు. అవే రిజర్వేషన్ ఉండటం వల్ల అనుభవం కలిసి వచ్చే అంశంగా ఉంటుందని అనుకుంటున్నారు. రాకపోవడం ఖాతాలు ఫ్రీజింగులో ఉండటం. కేంద్ర నిధులు రాష్ట్రం వాడుకోవడం, గ్రామపంచాయతీలో సగం అభివృద్ధి పనులు జరిగి ఉండటం వంటివి జరగగా అవి ఇప్పుడు ఉండే అవకాశం లేకపోవడంతో ప్రస్తుతం పదవి యోగం లాభదాయకంగా ఉంటుందన్న ఆశలతో ఉన్నారు. పల్లెల్లో స్థానికపోరుపై చర్చలు మొదలు కావడంతో మళ్లీ గ్రామాలలో ఎన్నికల కోలహాలం నెలకొంది.

కొనసాగింపు మంచి నిర్ణయం



అలుగుల సత్యనారాయణ
మాజీ సర్పంచ్, మేజర్ గ్రామపంచాయతీ
పెద్ద శంకరంపేట్

ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచిత కారణాల వలన గ్రామాలలో అనుకున్న లక్ష్యం సాధించలేదు. నాటి అధికార పార్టీ నేతలు సహకరించకపోవడం వలన మండలంలో ఆశించిన మేర అభివృద్ధి జరగలేదు. ప్రభుత్వం పార్టీ మళ్లీ అవకాశం ఇస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించి మేజర్ గ్రామపంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను.

బీసీలకు తీవ్ర అన్యాయం



కోసం విట్టల్,
టింకటి గ్రామ మాజీ సర్పంచ్,
మండల బిజెపి అధ్యక్షులు,

కులగణన చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ స్థానాలు బీసీలకు దక్కాలి. కులగణన అనంతరం ఎన్నికల నిర్వహించాలి.

అంగన్వాడీ కేంద్రానికి ఆట వస్తువుల పంపిణీ

- వారాహి ఇన్ఫ్రాటెక్ ప్రాజెక్ట్స్ కంపెనీ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల పరిధిలోని కమలాపూర్‌లోని అంగన్వాడి కేంద్రానికి వారాహి ఇన్ఫ్రాటెక్. ప్రాజెక్ట్ కంపెనీ వ్యవస్థాపకుడు ఆట వస్తువులను పంపిణీ చేశారు. దివంగత విగ్రాం గౌర గౌడ్ జ్ఞాపకార్థం అతని కుమారుడు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్ గౌడ్ శుక్రవారం దాదాపు రూ.50 వేలు విలువ చేసే ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజన్ గౌడ్ మాట్లాడుతూ అహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవడం వల్ల వారి మానసిక ఆనందం రెట్టింపు అవుతుందని చదువు పట్ల ఇష్టం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పలత, టీచర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ స్వప్న, రాజేశ్వర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, అంజయ్య, శాంత కుమార్, మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆడ కూతుళ్ళ పెళ్లికి కళ్యాణ లక్ష్మి వరం

- కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షమే



నవతెలంగాణ-పాపన్నపేట

ఆడ కూతుళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం పెళ్ళి కానుక అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అభివర్ణించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో 45 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పాపన్నపేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధక్షులు కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ నిరుపేద మహిళలు తమ కూతుళ్ల పెళ్ళి చేసే క్రమంలో, ప్రభుత్వం ఇచ్చే కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. పెళ్ళి జరిగిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం జరుగకుండా చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. సీఎం రేవంత్ అన్న మాట ప్రకారం ఆగస్టు 15 కల్లా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి తన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఆడ పడుచులను అవమానిస్తు మాట్లాడిన కేటిఆర్‌ను తెలంగాణలో తిరుగనివ్వబోమని హెచ్చరించారు. బస్సుల్లో మహిళలు పని లేకుండా ఊరికే తిరుగుతున్నారనడం సరి కాదన్నారు. పని విడిచి పెట్టి ఎవరు ఊరికే తిరుగరన్నారు. మహిళల ఆత్మగౌరవందెబ్బ తీసేలా మాట్లాడిన కేటీఆర్‌కు వారే తగిన బుద్ధి చెబుతారన్నారు. అనంతరం ఇటీవల మరణించిన జాకీర్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రైతు సమితి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ జెడ్పీటీసీ మల్లప్ప, జిల్లా అధికార ప్రతినిధి శ్రీ కాంతప్ప, నాయకులు ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, రాము, కో ఆప్షన్ సభ్యులు గౌస్, నరేందర్ గౌడ్, ముశెట్టి కిష్టయ్య, శ్రీనాథ్, ఇబ్రహీం, భూమయ్య, బాబార్ పటేల్, రామాగౌడ్, కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు.

పూర్తి రుణమాఫీ అవాస్తవం

- బీఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్



నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల నిధులు పూర్తిస్థాయి రుణమాఫీకి అవసరమని స్వయంగా ముఖ్యమంత్రి గతంలో ప్రకటించారు. ఆగస్టు 15 తారీఖు లోపు పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తానని ప్రజలకు మాటిచ్చిన ముఖ్యమంత్రి అందులో కనీసం సగం మంది కూడా రుణమాఫీ చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని బీఆర్ఎస్ పార్టీ మనోహరాబాద్ మండల నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చెప్పినట్టుగా 47 లక్షల మంది రైతులకు కేవలం 22 లక్షల మంది రైతులకే ఇప్పటిదాకా రుణమాఫీ జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీకి అవసరమని పేర్కొన్న ముఖ్యమంత్రి కేవలం రూ.17934 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. ఇప్పటివరకు జరిగింది. కేవలం 47% రుణమాఫీ మాత్రమే అని, ఇంకా 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉందని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ తెలిపారు. సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 తేదీలోగా చేయాలని ముఖ్యమంత్రి మీద ఒత్తిడి తీసుకురావడం వల్లనే ఈమాత్రం రుణమాఫీ అయిందన్నారు. ఇప్పటికైనా అంకెల గారడి, అబద్ధపు ప్రసంగాలు చేయకుండా పూర్తిస్థాయి రుణమాఫీ చేసి మిగతా 25 లక్షల మంది రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం





నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. టపాకాయలు కాలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ మహిళలను అగౌరవపరిచే విధంగా మాట్లాడినందుకు నిరసనగా మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేటీఆర్ అహంకారంతో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం జరిగిందని అందుకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు. బస్సులలో ప్రయాణం చేస్తున్న మహిళలను ఇష్టం వచ్చిన డ్యాన్సులు చేసుకోవచ్చని అనుచితంగా మాట్లాడినందుకు మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారుతి, లింగం గౌడ్, అమర సేనా రెడ్డి, తమన్నా, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, ముత్యాల మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, లౌడియా రామచందర్, శ్రీనివాస్, వినోద్, రమావత్ రాజు, బాజే రమేష్, చిన్న అంజా గౌడ్, భాస్కర్ గౌడ్, తుమ్మల రమేష్, మావురం రాజు, హృతి కేష్, బాగా గౌడ్, రాజిరెడ్డి, లింగు స్వామి, శ్రీశైలం, బాలయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బురదమయంగా షౌకత్ పల్లి రోడ్డు



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్రంలోని రోడ్లన్నీ బీటీ రోడ్లుగా మారుస్తామని రోడ్లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామనీ రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నది. మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామపంచాయతీ పరిధిలోని షౌకత్ పల్లి గ్రామం నుంచి ధర్మారం గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు పూర్తిగా బురద మయంగా ఉందని చౌకపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు బాగు చేయాలని అధికారులకు గతంలో ఎన్నోసార్లు మొర పెట్టుకోన్నారని, అయినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. డి.ధర్మారంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నందున అక్కడికి వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, ద్విచక్ర వాహనాలు కూడా నడవలేని పరిస్థితి ఉందంటున్నారు. బీటీ రోడ్డు మంజూరు అయిందని పనులు మొదలు పెడతామని అధికారులు దాటవేస్తున్నారు తప్ప పనులు మొదలు పెట్టడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు బాగు చేయాలని షౌకత్ పల్లి గ్రామస్తులు వేడుకుంటున్నారు.

సామాజిక బాధ్యతలో ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్

- ఎమ్మెస్ అగర్వాల్ ఫౌండరీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనురాగ్ అగర్వాల్



నవతెలంగాణ-మనోహరాబాద్

హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన ప్రముఖ ఉక్కు తయారీ సంస్థ ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో పాలు పంచుకుంటుందని ఎమ్మెస్ అగర్వాల్ ఫౌండరీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనురాగ్ అగర్వాల్ తెలిపారు. ఇందులో భాగంగా రంగయ్య పల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా అనురాగ్ అగర్వాల్ మాట్లాడుతూ కమ్యూనిటీ అభివృద్ధికి, విద్యా మద్దతుకు ఎంఎస్ఏఎఫ్ కొనసాగుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.విద్యార్థులు వారి విద్యా వ్యక్తిగత జీవితాలను నావిగేట్ చేయడానికి అవసరమైన సాధనాలతో సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన కీలకమైన అంశాలను కవర్ చేయడానికి, అభివృద్ధి చెందుతున్నప్పుడు విద్య, యుక్తవయస్సులో తగు సమాచారంతో నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడటానికి అవసరమైన జీవిత నైపుణ్యాల సెషన్‌ల శ్రేణి నిర్వహించబడిందన్నారు. ఈ జీవన నైపుణ్యాల సెషన్‌లు పరిశుభ్రత, లింగ సమానత్వం, విద్య యొక్క ప్రాముఖ్యత, కెరీర్ గైడెన్స్ వంటి కీలకమైన అంశాలను కవర్ చేశాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆకట్టుకునేలా పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించామన్నారు. ప్రాథమిక దశ విద్యార్థులు లెమన్ స్పూన్ రేస్, డ్రాయింగ్ కాంపిటీషన్, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ రేస్‌లలో పాల్గొన్నారని తెలిపారు. సెకండరీ గ్రేడ్ విద్యార్థులు త్రోబాల్, డ్రాయింగ్ పోటీలు, రన్నింగ్ రేసులను ఆస్వాదించారు. ప్రాథమిక, మాధ్యమిక స్థాయిల నుంచి విద్యార్థులను ప్రేరేపించే లక్ష్యంతో ఇంటరాక్టివ్, విద్యా కార్యకలాపాలతో ఆహ్లాదకరంగా సాగిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ విజ్ఞానాన్ని, టీం వర్క్‌ను ప్రదర్శించే ఆకర్షణీయమైన క్విజ్ పోటీలు కూడా జరిగాయని తెలిపారు. ముఖ్య మార్కెటింగ్ అధికారి శ్రీ ఎర్రా వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, "ఎంఎస్ఏఎఫ్ వద్ద , తమ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యకలాపాలు సానుకూల ప్రభావాన్ని సృష్టించాలనే లక్ష్యంలో ప్రధానమైనవన్నారు.

ఎలక్ట్రిసిటీలో ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్

ఐటీసీ, ప్రతం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఎలక్ట్రిషన్, సోలార్‌లో ఇచ్చే శిక్షణను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకుని ఉపాది అవకాశాలను పొందాలని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండలంలోని దండుపల్లిలోని ప్రతం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగాయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా ఎలక్ట్రిషన్, సోలార్‌లో ఉచిత శిక్షణను ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉచిత శిక్షణతో పాటు శిక్షణ అనంతరం వారికి సమీప పరిశ్రమలలో సంస్థ ఆద్వర్యంలోనే ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందన్నారు. శిక్షణకు వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు ఇక్కడే ఉచిత హస్టల్ వసతిని కూడా కల్పించనున్నట్టు తెలిపారు. ఏదైనా పరిశ్రమలలో ఉద్యోగాలు పొందాలంటే ప్రతి ఒక్కరికి పనిలో నైపుణ్యం ఉండాలని దాని కోసం 40 రోజుల పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాలను చేపట్టి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాదిని పొందాలని మెట్టు బాలక్రిష్టారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జీవీద్‌పాషా, సంస్థ ప్రతినిధులు రసూల్, నామఅయకులు సుధాకర్‌రెడ్డిలతో పాటు శిక్షకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శిశుమందిర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

శ్రావణమాసం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో మహిళలు సామూహికంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు చేశారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో సామూహికంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. పూజారి రాయల మహేష్ శర్మ వరలక్ష్మి వ్రతం విశిష్టతను వివరించారు. మహిళలు భక్తులందరికీ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్, కార్యదర్శి క్రాంతి లాల్, పున్నయ్య, జంగం రాఘవులు, ప్రధానాచార్యులు, వీరప్ప, జైహింద్ రెడ్డి, శ్రీనివాస్, సీతారామారావు, ఆచార్యుల బృందం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులపై ప్రజాదర్బార్



- హాజరైన డీఆర్డీవో పిడి జయదేవ్ ఆర్య

నవతెలంగాణ-మర్కుక్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద జాబ్ కార్డు కలిగి ఉన్న కూలీలకు 100 రోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలని డీఆర్డీవో పిడి జయదేవ్ ఆర్య అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల పై మూడవ విడత సామాజిక తనిఖీలో భాగంగా శుక్రవారం మర్కుక్ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీవో పిడి హాజరైయ్యారు. గత వారం రోజులుగా మండలంలోని 16 గ్రామాలలో సామాజిక తనిఖీలలు నిర్వహించిన పనుల వివరాల నివేదికలను సామాజిక తనఖీ డీఆర్వోలు చదివి వినిపించారు. అనంతరం డీఆర్డీవో జయదేవ్ ఆర్య మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఉపాది హామీ పనులు బాగా నిర్వహించారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో అఫ్జలుద్దీన్, ఎంపీవో రాజలింగం, సామాజీక తనిఖీ ఎస్ఆర్పీ రాజు, డీఆర్పీలు ఉపాది హామీ ఈసీ రాజు,ఉఫాది హామీ టీఏలు స్వామి, నరేష్, సురేష్, క్వాలిటీ కాంట్ రోలర్ సంతోష్ రెడ్డి, ఈసీ రాజు,సీవో రాజు, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

ఓపెన్ జిమ్ వద్ద శుభ్రం చేయించిన అధికారులు



- గజ్వేల్ నవతెలంగాణ శీర్షికకు స్పందన

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి మహిళా భవన్ వద్ద ఉన్న ఓపెన్ జిమ్ వద్ద జిమ్ముమంటున్న ఆకుపచ్చ గడ్డి అనే శీర్షికతో శుక్రవారం నవతెలంగాణ దినపత్రికలో ప్రచురించింది. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ దుంబాల లక్ష్మి కిషన్ రెడ్డి అక్కడికి చేరుకొని ఓపెన్ జిమ్ వద్ద ఉన్న గడ్డిని మొక్కలను ట్రాక్టర్ బ్లేడ్ ద్వారా పూర్తిగా శుభ్రం చేయించారు. గత కొంతకాలంగా పెరిగిన గడ్డి మూలంగా వాకర్స్‌కు వస్తున్న ఇబ్బందులపై నవతెలంగాణ దృష్టి పెట్టి వార్తను స్వీకరించి దినపత్రికలో ప్రచురించింది. మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవడంతో సూర్య నమస్కారం అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన నవతెలంగాణ దినపత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

మండలంలో భారీ వర్షం

- మండల కేంద్రంలో వర్షపు నీరుతో నిండిన డ్రైనేజీలు

-చెరువును తలపించిన ప్రధాన రోడ్డు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో మండల కేంద్రంలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ బహిర్గతమైంది. డ్రైనేజీలు వర్షపు నీరుతో పూర్తిగా నిండి రోడ్డుపై ప్రవహించింది. మండల కేంద్రంలోని కరీంనగ్ ప్రధాన రోడ్డుపై వర్షపు నీరు నిలిచి చెరువును తలపించింది. పారిశుధ్యంపై అధికారుల అలసత్వం శుక్రవారం బట్టబయలైంది. డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిలవడం, పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా మారడం వల్ల దుర్వాసన వెదజల్లడంతో పాటూ దోమలకు నిలయంగా మారి ఇళ్లల్లోకి వస్తున్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో వాహనదారులు, కాలినడకన వెళ్లేవారికి ఇబ్బందులు తప్పడం లేదు. మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ టైఫాయిడ్ వంటి విష జ్వరాల భారిన పడుతున్నామని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండల,గ్రామాల్లో విధులు నిర్వర్తించే ప్రత్యేకాధికారులు,పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకపోవడం వల్లే పారిశుధ్యం పడకేసిందని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా, మండలాధికారులు స్పందించి అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను చక్కదిద్ది దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్‌లో నీటి సమస్య పరిష్కరించాలి



- యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి

నవతెలంగాణ-గజ్వేల్

బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్‌లోని పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టల్స్ నీ సందర్శించిన యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రవి మాట్లాడుతూ పాఠశాల హాస్టల్స్ కు ప్రధానంగా నీటి సమస్య ఉందన్నారు. ఈ హబ్‌లో నీరు లేకపోవడంతో పాఠశాలలోనీ మూత్రశయాలు మూసి వేయడం జరిగింది. పిల్లలు భోజన సమయంలో తమ ప్లేట్లు కడగడానికి కూడా నీరు లేని పరిస్థితి ఉందన్నారు. హాస్టల్ విద్యార్థులు త్రాగునీటికైనా మరుగుదొడ్లకైన మూత్రశాల ఇలా ప్రతి చిన్న విషయాన్ని కూడా పాఠశాలను వదిలి హాస్టల్ కు వచ్చి తమ నీటి అవసరాలని హెూస్టల్లో నే వినియోగించుకుంటున్నారు. హాస్టల్లో కూడా నీటి సౌకర్యం లేక బయట నుంచి నీటిని కొనుక్కొని మరీ వంట చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితిలో కూడా ఈ హాస్టల్లో ఏ ఒక్క అధికారి కూడా పర్యవేక్షణలో లేకుండా పోయిందన్నారు. హబ్ లో పెద్ద ట్యాంకు నిర్మించి, నీటి సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేయాలి పరిష్కారం చేయని లేనియెడల విద్యార్థులతో రోడ్డుమీదికి వచ్చి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తాటికొండ రవి హెచ్చరించారు.ఆయనతో పాటు యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, నాయకులు నరేష్, స్వామి తదితర పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ- గజ్వేల్

రాఖీ పౌర్ణమి సమీపిస్తున్న నేపథ్యంలో మహిళల పట్ల మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాక్యాలు శుక్రవారం దుమారం లేపాయి. ఇందులో భాగంగానే గజ్వేల్ పట్టణంలో డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ మహిళల పట్ల ఎంత గౌరవ ఉందో ఆయన మాటలు బట్టి తెలుస్తుందని అన్నారు. గతంలో పదేళ్ల అధికారంలో ఉన్న కేటీఆర్ కేవలం ఆయన చెల్లె కోసం మాత్రమే బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు విమర్శించారు. తెలంగాణ మహిళలు కేటీఆర్‌ను చీకొట్టేలా చేసుకున్నట్లు అన్నారు. ఉచిత బస్సులు మహిళలు బతుకమ్మ ఆటలు బీడీలు చుట్టేందుకు డ్యాన్సులు చేసినందుకు కేటాయించినట్లు చేసిన వాక్యాలు విడ్డూరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రానున్న కాలంలో మహిళలు భారత రాష్ట్ర సమితి కి తగిన బుద్ధి చెప్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఖాన్, కో ఆప్షన్ సభ్యులు రాజు, కాంగ్రెస్ నాయకులు నక్క రాములు గౌడ్, అస్గర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట



మహిళలపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలు ఎంతో ఆనందంగా జీవిస్తున్నారని, మహిళలకు ఎంతో గౌరవం దక్కుతోందని తెలియజేశారు. అలాంటి ఈ తరుణంలో తెలంగాణ మహిళలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిందించడం దారుణమని, వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, కట్కూర్ సింగల్విండో వైస్ చైర్మెన్ ముకుందారెడ్డి, అక్కన్నపేట పట్టణ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, మహిళా నాయకురాలు సుజాత, అధ్యక్షులు సారయ్య రాజిరెడ్డి బంధారం శ్రీనివాస్, యూత్ నాయకులు పత్తిపాక త్రిమూర్తి, పంగ రాకేష్, తదితరులు, పాల్గొన్నారు

అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చేర్యాల



మహిళల ఉచిత బస్సు ప్రయాణం పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, ప్రధాన కార్యదర్శి తోళ్ళ రాజేశ్వరి, మండల అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు వంగ జయ, కౌన్సిలర్లు ముస్త్యాల తార యాదగిరి, తుమ్మలపల్లి లీలా సంజీవులు,ఆడెపు నరేందర్, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, సీనియర్ నాయకులు పుర్మ ఆగం రెడ్డి,ఆడెపు చంద్రయ్య, దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల బాధితులకు న్యాయం జరిగేదెప్పుడు ?



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకున్న మల్లన్న సాగర్ భూ బాధితుల సమస్యలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పునరావృతం చేసిన కష్టాలను వాడుకొని, నేడు పీటమెక్కిన కాంగ్రెస్ పార్టీ ముంపు గ్రామ బాధితులను ఆదుకోకపోవడం చాలా బాధాకరమని, మల్లన్న సాగర్ ముంపు గ్రామాల బాధితులకు న్యాయం జరిగేదెప్పుడని తెలంగాణ రాష్ట్ర ప్రజా సంకల్ప ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాస్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం రామకృష్ణ ప్రభు తో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం కొందరు చేతుల్లో మాత్రమే ప్రజాస్వామ్యం బందీయై ఉందన్నారు. అగ్రవర్ణాల పనులకు ముందస్తు పీఠం వేశారని ప్రజాస్వామ్యబద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందాల్సినటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫలాలు అందాల్సినటువంటి పేదలకు అందని ద్రాక్షగా మారినట్లు తెలిపారు. బహుజనులపై జరిగే అన్యాయాలను, ప్రజా సమస్యలపై అండగా నిలుస్తామన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే మా వేదిక పక్షాన వందల మందికి న్యాయ సహాయం అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిలివేరి వెంకటేశ్ నేత, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

- మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల సందర్శన
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రోడ్డు, ప్రహరి గోడ త్వరగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్

వంటల నాణ్యతను తెలుసుకోవడానికి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యాలయం మొత్తం తిరిగి విద్యార్థులు ప్రశాంతంగా చదువుకొని ఉండేందుకు ఏమైనా సమస్యలు ఉన్నాయా విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్య ఎంత అని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయానికి వచ్చే రహదారి, కాంపౌండ్ వాల్ , నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని, డార్మిటరీ లేకపోవడంతో తరగతి గదిలోనే ఉంటున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 15 బాత్రూంలు,15 మరుగుదొడ్లు నిర్మించాలని, విద్యాలయం ఆవరణలో విద్యుత్ దీపాలు అమర్చాలని ప్రిన్సిపాల్ మాధవి జిల్లా కలెక్టర్‌ను కోరారు. విద్యాలయానికి రోడ్డు , కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మరుగుదొడ్లు, బాత్రూంల నిర్మాణానికి విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం డార్మెంటరీని సందర్శించి విద్యార్థుల వంట కొరకు ఉపయోగిస్తున్న బియ్యం, కూరగాయలు, పప్పులు, కోడిగుడ్లు ఇతర వంట సామాన్లను పరిశుభ్రతను పరిశీలించారు. రోజు ఏ రకమైన వంటలు విద్యార్థులకు వండి పెడుతున్నావని వంట మనిషిని అడిగి తెలుసుకుని శుభ్రంగా వంటలు చేసి వేడివేడిగా విద్యార్థులకు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కూర్చుని భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ అన్నం తినక ముందు తిన్న తర్వాత కచ్చితంగా చేతులను శుభ్రంగా కడుకోవాలని ఆహారాన్ని వృధా



చేయకుండా మీకు వడ్డించిన మొత్తం ఆహారాన్ని తినాలని ఆహారం రుచికరంగా లేకుంటే ప్రిన్సిపాల్‌కు చెప్పాలని సూచించారు . అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్ శుభ్రంగా వండి వేడిగా వడ్డించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు సరిగా ఆహారం తినకపోతే శారీరకంగా సరిగా ఎదగరు కాబట్టి వారు కచ్చితంగా ఆహారం తీసుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులను ఆదేశించారు.

కలెక్టర్ వెంట తహసీల్దార్ హరికిరణ్ కుమార్, ఎంపీడీవో మురళీధర్ శర్మ, ప్రిన్సిపల్ మాధవి ఈడబ్ల్యూ ఐడీరసీ ఏఈ షఫీ తదితరులు ఉన్నారు.

దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్



నవతెలంగాణ-రాయపోల్

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వరస దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగ ఉండాలని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట, చుట్టుపక్కల ఉన్నటువంటి జిల్లాలలో గత వారం రోజులుగా గ్రామ శివారులో తాళం వేసిన ఇంట్లో దొంగతనాలు జరుగుతున్నాయి. మీకు సంబంధించిన బంగారం, డబ్బులు, ఇతర విలువైన వస్తువులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. మీరు మీ ఇంటికి తాళం వేసి వేరే ఊరుకి వెళ్ళినట్లయితే మీ ఇంట్లోని విలువైన వస్తువులను మీతో పాటు తీసుకెళ్లండి. డబ్బులను బ్యాంకులో జమ చేసుకోండి. మీరు వెళ్లే విషయం మీ పక్క ఇంటివారికి, పోలీస్ వారికి తెలియపరచాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా మీ గ్రామంలో తిరుగుతున్నట్లయితే పోలీసులకు సమాచారం అందజేయలన్నారు. మీ గ్రామంలో నిరంతర నిఘా కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాలలోని దేవాలయాలలో ఉన్న హుండీలన్నింటిలో ఉన్న డబ్బులను,దేవత విగ్రహాల వద్ద ఉన్న బంగారు ఆభరణాలు ఏవైనా ఉంటే వాటిని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నరు. పోలీసులకు సమాచారం అందించాలంటే డయల్ 100 నెంబర్‌కు కాల్ చేయాలి లేదా సీఐ తొగుట 8712667342, ఎస్సై దౌల్తాబాద్, 8712667344, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ 8712667349. నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చు అన్నారు.

రుణమాఫీకి నోచుకోని 23 లక్షల మంది రైతుల పరిస్థితి ఏమిటి?

- తుపాకి రాముని మాటలు సీఎం మానుకోవాలి
- బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రైతు రుణమాఫీకి నోచుకోని 23 లక్షల రైతుల పరిస్థితి ఏమిటని గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ 45 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన తుపాకి రాముడు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చి 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారని ఇంకా 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ కావడం లేదని ఆయన పేర్కొన్నారు. తుపాకి రాముని మాటలు మానుకొని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చెయ్యాలన్నారు. కేవలం 46శాతం రుణమాఫీ జరిగిందని ఇంకా 54 శాతం రుణమాఫీ జరిగేది ఉందని పేర్కొన్నారు. 6 గ్యారంటీల విషయంలో మీరు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలైన పథకం ఉంటే చెప్పాలని లేదంటే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావును రాజీనామా చేయాలని హక్కు సీఎం రేవంత్ రెడ్డి లేదని హెచ్చరించారు. నీతిమాలిన నాయకుడిగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రం నుంచి రుణమాఫీ కానీ రైతులను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఆగస్టు లోపు 47 లక్షల మంది రైతులకు పూర్తిస్థాయిలోరుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరుగుతున్నారని బ్యాంకు మేనేజర్లు ఫీల్డ్ ఆఫీసర్లు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో రుణమాఫీ కానీ రైతులు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రుణమాఫీ కాని రైతుల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తామని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు బెండ మధు,కౌన్సిల్ సభ్యులు చందన రవీందర్, గుంటుకు శిరీష రాజు, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, నాయకులు నర్సింగారావు, స్వామి చారి, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై సీఎం మాటలు దిగజారుడుకు నిదర్శనం

నవతెలంగాణ-మర్కుక్



ఏకకాలంలో రూ.40వేల కోట్ల రుణమాఫీ చేస్తామని దేవుళ్ళ పై ప్రమాణం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మూడు విడుతలుగా రుణమాఫీ చేసి, సగానికి సగం రైతులకు కోత పెట్టడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మర్కుక్‌లో విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కింద రూ.31 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి మిగతా డబ్బులకు కోతపెట్టారని ఎద్దేవా చేశారు. రుణమాఫీ కానీ రైతులు ఎంతో దిగులు చెందుతున్నారని, రుణమాఫీలో కొర్రీలు పెట్టడంబాధకరమన్నారు. లక్షలాదిమంది రైతులకు రుణమాఫీ వర్తించ లేకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. రైతులకు రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ కూడా రైతు భరోసా వేయకుండా ప్రభుత్వం రూ.7500 కోట్లను రుణమాఫీకి మళ్లించి రైతులకు పెట్టుబడి సాయం డబ్బులు ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిందన్నారు. అనేక కారణాలతో రుణమాఫీ వర్తించకుండా లక్షలాదిమంది రైతులకు అన్యాయం చేసిందని అందుకు తక్షణమే వారందరికీ రుణమాఫీ చేసి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను తామే పూర్తి చేశామని గొప్పలు చెప్పుకోవడంలో తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు రైతాంగానికి కొత్తగా చేసిందేమి లేదన్నారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిన తర్వాత హరీష్ రావు పై మాట్లాడాలని, అనేక మంది రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, సాయిని మహేష్, సుధాకర్ రెడ్డి, తదితరులున్నారు

ఇచ్చిన మాట ప్రకారం రాజీనామా చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట



రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే హరీశ్ రావు వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని టీపీసీసీ సెక్రెటరీ గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15న 2 లక్షల రుణమాఫీ చేశారని అన్నారు. హరీశ్ రావు కూడా చెప్పిన మాట ప్రకారం రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, బిజ్జం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలలో మరింత విశ్వాసం కోల్పోవద్దు

రెండు లక్షల రుణమాఫీ అయిన సందర్భంగా రాజీనామా చేస్తా అన్న హరీశ్ రావు వెంటనే రాజీనామా చేయాలని, మాటతప్పి ప్రజలలో మరింత విశ్వాసాన్నికోల్పోవద్దని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పాడని అన్నారు. ఆ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ అమలు చేశారని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్ యాదవ్, నజ్జు, అజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని బీసీ సెల్ నంగునూరు మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ రుణమాఫి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమన్నారు. హరీశ్ రావు కల్లబొల్లి మాటలతో కాలమెల్లదీస్తు డ్రామాలాడుతున్నడని ఆరోపించారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట



అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని టీపీటీ ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి .తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కార్యకర్తల సమావేశం ఉపాధ్యాయ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వపాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి, ఎస్జీటీ ఉపాధ్యాయులతో ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, పార్లమెంటుకు పంపాలన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావాల్సిన 5 డీఏలను వెంటనే మంజూరు చేయాలన్నారు. నూతన వేతన సవరణ సంఘం సిఫారసులను వెంటనే తెప్పించుకొని, జూలై 2023 నుంచి పీఆర్‌సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఉపాధ్యాయులకు ఆర్థిక శాఖలో రావాల్సిన పెండింగ్ బిల్లులు అన్ని వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో సర్దుబాటు సరిగ్గా చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే హేతుబద్ధంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్లు కేశవరెడ్డి, జానకి రాములు, జిల్లా నాయకులు శివాజీ, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా మిట్టపల్లి సుధాకర్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా మిట్టపల్లి సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిద్దిపేట జిల్లా ఎడ్ల గురువారెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ సమక్షంలో నూతన సభ్యులను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి సుధాకర్‌ను సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గతంలో ఏఐఎస్ఎఫ్‌లో చేరి అనేక ఉద్యమాలు చేశామని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి సిద్దిపేట రూరల్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో సీపీఐ జిల్లా కౌన్సిల్ ఎంపికకు సహకరించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కలవేణి శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంద పవన్, శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరుల పాల్గొన్నారు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలం మహ్మదపూర్ గ్రామానికి చెందిన పిట్టల బాలయ్యను శుక్రవారం సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేశారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ సీపీఐ మండల కార్యదర్శి గడిపె మల్లేశ్ తెలిపారు. బాలయ్య మాట్లాడుతూ గత 40 ఏళ్ళుగా భారత కమ్యునిస్టుపార్టీలో కార్యకర్త స్థాయి నుంచి అనేక ప్రజా పోరాటాలో చురుకైన నాయకుడిగా పని చేసినట్లు పేర్కొన్నారు. సీపీఐ సిద్దిపేట జిల్లా నాయకత్వం తనను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేసేందుకు కృషి చేసిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కళవేని శంకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్ కు పిట్టల బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

గీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

- సమస్యల పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు ప్రయత్నం చేయడం లేదు
- ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయి
- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు



నవతెలంగాణ-చేర్యాల

గీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు పిలుపునిచ్చారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన అమరుల యాధిలో భాగంగా శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో కార్మిక సంఘం చేర్యాల పట్టణ, మండల కమిటీ ల ఆధ్వర్యంలో అంబటి గోపాల్,అంబాల బుచ్చిరాములు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గీత కార్మికులు అంగడి బజారు నుంచి దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో జయరాములు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్లుగీత కార్మిక ఉద్యమాలలో పనిచేస్తూ అమరులైన బొమ్మగాని ధర్మ బిక్షం. బైరు మల్లయ్య. తోట్ల మల్సూరు, బోలగాని పుల్లయ్య,అంబటి సత్యనారాయణ, గుడాల చంద్రయ్య, మేరింఢ్ల శ్రీనివాస్ లాంటి ఎందరో అమరవీరులు కల్లుగీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిస్తూ వారు చూపిన మార్గంలో సిద్దిపేట జిల్లాలో కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సుమారు 5 లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు పని చేయడం లేదని ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని విమర్శించారు. కేవలం వాగ్దానాలు ఇవ్వడం వరకే పరిమితం అవుతున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. కల్లుగీత వృత్తి రక్షణ కోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేయడం కోసం ఆధునికరించడం కోసం భవిష్యత్తులో గీతా కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బండకింది అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల సబ్సిడీ రుణం ఇవ్వాలని, ప్రతి గీత కార్మికుడికి ఉచితంగా సేఫ్టీ మోకులు, మోటార్ సైకిళ్ళు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక కుటుంబాల యువకులకు ఉపాధి కల్పించాలని, కార్మికుల సంక్షేమానికి రూ. 5 వేల కోట్లు కేటాయించాలని, గీత కార్మికుల పెన్షన్ రూ. 5 వేలకు పెంచి ఇవ్వాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనం వద్ద ఉన్న నీర కేంద్రానికి నిధులు కేటాయించి వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అనగోని నర్సింలు, మద్దూరు మండల అధ్యక్షులు పోతుగంటి లింగం,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కనకయ్య, రణం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో బీఆర్ఎస్‌కి బిగ్ షాక్

- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి చేరిక
- 30 మందిని పార్టీలోకి ఆహ్వానించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- హరీశ్ రావ్ రాజీనామా చేయాలని డిమాండ్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలోని కమ్మరపల్లి గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి



పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని , ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రూ.2 లక్షలు రుణమాఫీ చేశారని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావ్‌కి నిజంగా చిత్త శుద్ధి ఉంటే రాజీనామా చేసి తీరాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరారన్నారు. కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, ఉపాధ్యక్షుడు కదుదూరి నరేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మిద్దె ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీలు అనంతుల రాజు చర్లపల్లి బాల్రెడ్డి, సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి, టెలికాం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పేదరికం చదువుకు అడ్డు కాదు

- నేటి బాలలే రేపటి భావిపరులు
- ఎడ్యుకేషన్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యుడు గుర్రప్ప గారి మాధవరెడ్డి




నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని ఎడ్యుకేషన్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యుడు గుర్రప్ప గారి మాధవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మాజీ సర్పంచ్ కిష్టయ్య లు అన్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు నోటు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాదని సూచించారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువు చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ ఉపసర్పంచ్ దిలీప్ రెడ్డి, గ్రామస్తులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతుల కళ్ళల్లో ఆనందం

నవతెలంగాణ-అక్కన్నపేట



ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా వరంగల్‌లో రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ రెండు లక్షల పంట రుణాలు మాఫీ చేసిందని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల మల్లా రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ముకుంద రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుజాత, మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సారయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు గేదె మృత్యువాత

నవతెలంగాణ-తొగుట



పిడుగు పాటుకు గేదె మృత్యువాత చెందిన సంఘటన మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం గ్రామానికి చెందిన సుతారి మల్లేశం వ్యవసాయ పొలం వద్ద ఎప్పటిలాగే మధ్యాహ్నం పశువులను మేతకు వదిలాడు. ఈ క్రమంలో ఉరుములు మెరుపులతో పిడుగు పడటంతో మేత మేస్తున్న గేదె అక్కడికక్కడే పడిపోయింది. మల్లేశం వెళ్లి చూడగా అప్పటికే మృత్యువాత చెందిందని ఆవేదను వ్యక్తం చేశారు. గేదె మరణంతో రూ. 20 వేల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

కేటీఆర్‌కు మతిభ్రమించి మహిళలపై వాఖ్యలు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ ఆగ్రహం
- వాఖ్యలకు నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-బెజ్జంకి



అధికారం కోల్పోయి కేటీఆర్ మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీ మహిళలకు కల్పించిన ఆర్టీసీలో బస్సులో ఉచిత ప్రయాణంపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ శ్రేణులు కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, కార్యకర్తలు హజరయ్యారు.

ఉపాధ్యాయుని ఇంటికి వచ్చిన మైనంపల్లి

నవతెలంగాణ- గజ్వేల్



ఉపాధ్యాయులు మల్లికార్జున ఇంటికి శుక్రవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వచ్చారు. ఉపాధ్యాయులు మల్లికార్జున్ సోదరి వివాహం ఈనెల 18న తన సోదరి శైలజ వివాహం గజ్వేల్ లో ఉన్నందున ముందుగానే ఆశీర్వదించేందుకు మైనంపల్లి హనుమంతరావు వచ్చారు. దీంతో కుటుంబ సభ్యుల సంతోషానికి అవధులు లేవు. ఉపాధ్యాయులు మల్లికార్జున గతంలో టీఎన్ఎస్ఎఫ్ లీడర్ గా మొదటి నుంచి మైనంపల్లికి నమ్మిన బంటుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్‌గాడి పల్లి భాస్కర్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ వెంకట్ నర్సింహారెడ్డి, సమీర్, గాడి పల్లి అనూఫ్ తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌లో దేవీ రవీందర్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ -గజ్వేల్



జనహృదయనేత ప్రజల బంధువుడు మాజీ రైతు బంధు కమిటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఎంపీటీసీల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా శుక్రవారం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం డీవీఆర్ టీం సభ్యులు మాట్లాడుతూ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న దేవి రవీందర్ అన్న జన్మదినం జరపడం సంతోషంగా ఉందా అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో సోషల్ మీడియా మాజీ కన్వీనర్ శివ కుమార్,దుబ్బాక యాదగిరి, బయ్యారం యాదగిరి, రాజు, గాలేంక శ్రీనివాస్, భాస్కర్, గిరి ఆంజనేయులు పాల్గొన్నారు

సిద్దిపేట ఇంజనీరింగ్ అసోసియేషన్ వర్క్స్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట ఇంజనీరింగ్ అసోసి యేషన్ వర్కర్స్ నూతన కమిటీ అధ్యక్షులుగా కట్కూరి రవీందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, క్యాషియ ర్‌గా కైలాస్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, సహాయ కార్యదర్శిగా కృష్ణలను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారని తెలిపారు. మాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరించిన ముదిరాజ్ సంఘం నాయకులు

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలోని మల్లన్న కాంప్లెక్స్ ఆవరణలో మండల తెలంగాణ ముదిరాజ్ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కొరివి కృష్ణ ముదిరాజ్ విగ్రహా ఆవిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25న జిల్లాలోని ముదిరాజ్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నందున సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచారు. నిజాం హయాంలో ముదిరాజ్‌లను ఏకం చేసిన వ్యక్తి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, మేడికాయల వెంక˘టేశం, మండల అధ్యక్షుడు అన్నబోయిన బిక్షపతి, సుతారి రాజు, ఎ పాల్గొన్నారు.

18న ఉచిత గ్రూప్-2 నమూనా పరీక్ష

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని పవిత్ర జూనియర్ కళాశాలలో ఈ నెల 18న ఉదయం 9:30 గంటలకు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ సహకారంతో గ్రూప్ 2 మోడల్ పరీక్ష నిర్వహిస్తామని నిర్వాహకులు బి వెంకటేష్ చారి, కళాశాల డైరెక్టర్ సతీష్, కాంగ్రెస్ నాయకులు మంద పాండు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పరీక్ష రాసే అభ్యర్థులు శనివారం సాయంత్రం లోగా తమ పేర్లను 9550927467 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

బాధిత కుటుంబానికి నర్సారెడ్డి పరామర్శ

నవ తెలంగాణ - కొండపాక



కొండపాక మండలం గిరాయిపల్లి గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సంతోష్ కుమార్ చారి విద్యుదాఘాతంతో మృతి చెందా డు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10వేలను ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఆయన వెంట పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు లింగారావు తదితరులున్నారు.

హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే హరీశ్ రావు వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని చెప్పి, ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ రుణమాఫి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. హరీశ్ రావు కల్లబొల్లి మాటలతో కాలమెల్లదీస్తు, ప్రభుత్వం పై తప్పుడు, అబద్ధపు ఆరోపణలు చేస్తూ కాలమెల్లదీస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసం మహేందర్, పర్శరాం, బత్తిని గణేష్, కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట



రుణమాఫీ చేయలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్ చేశారనీ, రుణమాఫీ అమలు చేశాం ఇప్పుడు ఏమంటావు హరీష్ రావు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దరిపల్లి చంద్రం ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హరీశ్‌రావు రాజీనామా చేయాలనీ, లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలనీ కోరారు. అమర వీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలనీ డిమాండ్ చేశారు. జిల్లా రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనీ, లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుం టుందని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరిట మోసం చేశారనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజక˘వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు అంది చడానికి ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమేశ్ యాదవ్, నరేందర్, రాజు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజా వేదిక

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులను ఇటీవల సోషల్ ఆడిట్ బృందం తనిఖీ చేసి నివేదిక రూపొందించిన నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఇంచార్జి ఎంపీడీవో మహబూబ్ అలీ అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిసినల్ డీఆర్ డీఓ బాల కృష్ణ, ఏపీడీ శివాజీ, అంబుడ్స్ మెన్ ఆరిఫ్, సోషల్ ఆడిట్స్ రిసోర్స్ పర్సన్ గంగ రాజు, ఎస్‌టీఎం దత్తు సమక్షంలో ప్రజా వేదిక కొనసాగింది. మండలంలోని 18 గ్రామాల్లో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు రూ.3.75 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులను పరిశీలించి పెండింగ్ పనులు, కూలీలకు డబ్బుల చెల్లింపు, ఇతరత్రా విషయాలను గుర్తించిన వివరాలను చదివి వినిపించారు. హాజరు, మస్టర్ రోల్, ఆన్ లైన్ తప్పుడు ఎంట్రీ, ఇతరత్రా అంశాలకు సంబంధించి రూ.22 వేలు రికవరీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎపీఓ మంజుల, పంచాయతీ కార్యదర్సులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హరీశ్‌రావును రాజీనామా కోరే నైతిక హక్కు సీఎంకి లేదు

నవతెలంగాణ-నంగునూరు



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును రాజీనామా కోరే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్యలు అన్నారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేని రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో మాజీ మంత్రి హరీశ్‌రావు పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేయలేకనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ల పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులు ఉంటే 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి పూర్తయినట్లు ఖమ్మం సభలో సీఎం రేవంత్ రెడ్డి తెలపడం సిగ్గుచేటు అన్నారు. రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పి కేవలం రూ.18 వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని అవసరమైతే నీ అధికారులను అడిగి తెలుసు కోవాలని సూచించారు. సంపూర్ణ రుణమాఫీ అయ్యేంత వరకు ప్రభుత్వం పై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సంగు పురేందర్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిప్పని నాగేందర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగు రాజు గౌడ్, కర్ణకంటి వేణు, పాల్గొన్నారు.

వైద్య సౌకర్యాలు అటకెక్కాయి



- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచితంగా పేదలకు అందుతున్న వైద్య సౌకర్యాలు అటకెక్కాయని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతినెల ఉచితంగా అందించే మందులలో కాంబినేషన్ మెడిసిన్ లేకపోవడంతో ప్రయివేటు మెడికల్ షాపుల్లో మందులు కొనుకుంటున్నారన్నారు. రాష్ట్రానికి అవసరమైన వాటిని రేవంత్ రెడ్డి ఇప్పటివరకు కేంద్రం నుంచి ఏం తీసుకొచ్చాడో ప్రజలకు చెప్పాలన్నారు. గత పది నెలల్లో ప్రభుత్వ దవాఖానాలను అధ్వాన స్థితిలోకి తీసుకొచ్చారన్నారు. రుణమాఫీ, ప్రభుత్వ పథకాలు రాని వారికి సమాధానం చెప్పే కాంగ్రెస్ నాయకులే సిద్దిపేటకు రావాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ సతీష్, సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ మెంబర్ శ్రీనివాస్, నరసింహులు, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఇటీవల ప్రమాదవశత్తు ఆటో యాక్సిడెంట్లు తీవ్ర గాయాలైన విషయాన్ని తెలుసుకొని కాంగ్రెస్ దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారిని పరామర్శించారు. మిరుదొడ్డి మండలం లక్ష్మీ నగర్ గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాత్తు ఆటో యాక్సిడెంట్ అయిన పుట్ట మానస బాలమల్లును పరామర్శించినరు. ఆయన వెంట లక్ష్మి నగర్ మాజీ సర్పంచ్ కనకరెడ్డి, అందె సర్పంచ్ శంకర్, అల్వాల గ్రామం తాజా మాజీ సర్పంచ్ కిష్టయ్య, ప్రశాంత్, అరెపల్లి రాజు, తదితురులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



దుబ్బాక మండల పరిధిలోని రఘోత్తంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కడుదూరి రాజిరెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలుసుకుని శుక్రవారం రాజిరెడ్డిని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్య పడొద్దనీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఎనిమిది నెలలు గడుస్తున్న ఇప్పటికీ విద్యాశాఖకు మంత్రిని కూడా కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సుమారు ఎనిమిది వేల మూడు వందల కోట్లు బకాయిలుగా ఉన్నాయని ఆరోపించారు. దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు తగినన్ని నిధులు కేటాయించకుండా విద్యారంగ సంక్షోభానికి ప్రభుత్వాలు కారణం అవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయాలు అభివృద్ధి కొరకు ప్రత్యేక గ్రాంట్స్ కేటాయించాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం, భాస్కర్, పశ్చిమ బెంగాల్ నాయకులు అరిఫ్ను , పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్, శ్రీకాంత్, రాజేశ్వర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు చరణ్, తిరుపతి, మస్తాన్, రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్, శ్రీనివాస్, పవన్, రాణా ప్రతాప్, ఉదయ్, నిరంజన్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రయివేట్ ఆసుపత్రులు బంద్

నవతెలంగాణ-సిద్దిపేట

కోల్‌కత్తా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మహిళ పీజీ డాక్టర్‌ను అత్యంత పాశువికంగా మానభంగం చేసి, కిరాతంగ గొంతుకోసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐఎంఏ ఇచ్చి పిలుపు మేరకు శనివారం సిద్దిపేటలోని ప్రయివేట్ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు సిద్దిపేట ఐఎంఏ అధ్యక్షులు భాస్కరరావు, కార్యదర్శి రవికాంత్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ అన్ని ఆసుపత్రులు మూసి వేసి ఉంటాయని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, కుల, మత వర్గ ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తమ నిరసనకు సహకరించాలని కోరారు.

సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ ఆకుల రంజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణ ప్రజలు వ్యాధులు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని 15 వార్డులో డ్రైడే ఫ్రైడే, సఫాయి అప్నా బీమారి భగావో అనే కార్యక్రమాలు చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ఇంటి పరిసరాలలో ఉన్న పాత డబ్బాలు, టైర్లలో, పాత గోళాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. వార్డులలో.స్ప్రే బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణాధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్ సాంబ రాజు, జవాన్లు సారయ్య, ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- హుస్నాబాద్‌లో కాంగ్రెస్ నాయకుల నిరసన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



మాజీ మంత్రి కేటీఆర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహిళలను చిన్నచూపు చూస్తున్న కేటీఆర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షులు బంక చందు, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, చిత్తారి రవీందర్ పద్మ, కోమటి సత్యనారాయణ, హక్కు శ్రీనివాస్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన నితిన్ కు రూ. 16 వేల సీఎం సహాయ నిధి చెక్కును పాతూరు మాజీ సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలుతో కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షులు గుర్రాల నర్సింలు, గ్రామ అధ్యక్షులు బి. నర్సింలు, నాయకులు కనకయ్య, వెంకటేష్, తదితరులున్నారు.

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మంగి కిషన్‌కు సీఎం సహాయ నిధి రూ. 57 వేల చెక్కును మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మాజీ నాచారం ఆలయ చైర్మెన్ హరి పంతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, మాజీ ఎంపీటీసి రాజేష్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, కిష్ట గౌడ్, మేకల శ్రీనివాస్ తదితరులున్నారు.

గుండారెడ్డిపల్లిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని మగ వ్యక్తి (65) మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ శివారులో మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు. తెలుపు గీతల చొక్కా, నలుపురంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, మృతుడి వివరాలు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆకునూరు బైపాస్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

- ఎంపీఓ మహబూబ్ అలీకి సీపీఐ వినతి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరు గ్రామంలో బైపాస్ మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీఓ మహబూబ్ అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ ఆకునూరు బీజేఆర్ చౌరస్తా, ముదిరాజ్ కాలనీ నుంచి ఆకునూరు గ్రామ చివరి వరకు పూర్వం నుంచి ఉన్న బైపాస్ మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసమై అరగజం లోతు మురికి గుంతలుగా ఏర్పడి అస్తవ్యస్తంగా తయారైందని, ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీఓ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి తాత్కాలికంగా మట్టి పోయించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు అశోక్ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఈరి భూమయ్య, సిద్ధిరాం భద్రయ్య, రాజు, మల్లేశం ఉన్నారు.

గజ్వేల్ నేతలతో ఎంపీ ఈటెల రాజేందర్

- గజ్వేల్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి
- గజ్వేల్ నేతలకు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పిలుపు

నవతెలంగాణ-గజ్వేల్



త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న బీజేపీ క్యాడర్ సిద్ధంగా ఉండాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం సమీపంలో ఉన్న ఆయన వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు ఆయనను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చూపాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. నియోజకవర్గంలో 175 గ్రామపంచాయతీలు ఉన్నాయని అన్ని స్థానాల్లో పోటీ చేసేలా సిద్ధం చేసుకోవాలని కోరారు. రానున్న అన్ని ఎన్నికల్లో యువకులకు అధిక ప్రాధాన్యత పార్టీ ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బారు అరవింద్, బారు అనిల్, బారు ఆదర్శ్, టౌన్ ఉప అధ్యక్షుడు పొట్టి లక్ష్మణ్, బీజేవైఎం ప్రెసిడెంట్ జూపల్లి సాయికిరణ్, దాతరపల్లి బూత్ అధ్యక్షుడు బాసురాజు, జూపల్లి భాస్కర్ పాల్గొన్నారు.

చేర్యాల పట్టణ బంద్ ప్రశాంతం



నవతెలంగాణ-చేర్యాల
బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన చేర్యాల పట్టణ బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప దేవాలయం నుంచి అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బందుకు వివిధ సంఘాలతో పాటు వర్తక, వ్యాపార సంఘం చేర్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ మద్దతు తెలిపాయి.

విజేతలకు బహుమతులు అందజేసిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్

నవతెలంగాణ-తొగుట
స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, కురుమ సంఘం మండల అధ్యక్షులు దేవు నూరి పోశయ్య విద్యార్థుల



బహుమతులు ప్రదానం చేశారు. స్వతంత్ర దినోత్సవ సంబరాలు సందర్భంగా విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో కనువిందు చేశారు.

లక్ష్మీదేవి చిత్రాన్ని టీ పొడితో అద్భుతంగా చిత్రం

నవ తెలంగాణ- గజ్వేల్



శ్రావణంలోని వరలక్ష్మీ వ్రతం శుభ సందర్భాన్ని పురస్కరించుకొని టీ పొడిని ఉపయోగించి లక్ష్మీదేవి అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపి తన ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు. మహిళలందరు కూడ వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొని లక్ష్మీదేవి ఆశీస్సులు పొందుతారన్నారు.

ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట
జపాన్ కరాటే అసోసియేషన్, షోటోకాన్ స్టైయిల్ వారి ఆధ్వర్యంలో స్థానిక అంబిటస్ స్కూల్‌లో రాక్షబంధన్ పురస్కరించుకుని కరాటే విద్యార్థులు రాఖీలు కట్టించుకొని, ఒకరి నొకరు మిఠాయిలు పంచుకోవడం జరిగిందని కరాటే మాస్టర్ భాగ్యరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న చెల్లెల మధ్య ఉన్న బంధాన్ని మరింత



పెంచడానికి ఇలాంటి పండుగలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్స్ తేజస్విన్, ప్రవీణ్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మాల మహా నాడు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు నాయకులు వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, నోముల బాలయ్య, యాస శ్రీనివాస్, బందెల హరీష్, జెల్లా రమేష్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో కాసీంపూర్ వాసి మృతి

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కాసింపూర్ గ్రామానికి చెందిన కుంట మల్లేషం(36) సంవత్సరము క్రితం బ్రతుకు తెరువు కోసం మేడ్చల్‌కి కుటుంబముతో కలిసి వెళ్ళినారు. మేడ్చల్ రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర మల్లేశం బుధవారం రోడ్డు దాటుతున్న క్రమంలో రాయల్ ఇన్ఫీల్డ్ బండి అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో బలమైన గాయాలయ్యాయి. గాంధీ ఆసుపత్రికిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. పేద కుటుంబానికి చెందిన మల్లేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

కడుపునొప్పితో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-చేగుంట : మాసాయిపేట గ్రామానికి చెందిన జంగిటి స్వప్న (33) గత కొన్ని రోజుల నుంచి తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందారు. అయినప్పటికి ఫలితం లేకుండా పోయింది. తీవ్ర కడుపునొప్పి బాధలు భరించలేక శుక్రవారం ఉదయం తన ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలితల్లి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం

నవతెలంగాణ - తూప్రాన్



తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన జింక అనిత ఈనెల 14వ తేది నుంచి కనబడడం లేదని కుటుంబ సభ్యులు తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎవరికైనా మహిళ కనబడినట్లయితే 9849348443, 9849295909, 7981172665లకు ఫోన్ నెంబర్లకు సమాచారం తెలపాలని వారు కోరారు. ఫిర్యాదు స్వీకరించిన తూప్రాన్ ఎస్ఐ శివానంద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫేమస్ బేకరికి రూ.10 వేల జరిమానా



నవతెలంగాణ - తూప్రాన్
తూప్రాన్ మున్సిపాలిటీలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఫేమస్ బేకరీలో మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. బేకరీలలో అమ్ముతున్న పదార్థాలలో నాణ్యత లోపించడంతో బేకరీ యాజమాన్యానికి తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ రూ.10 వేల జరిమానా విధించారు. ఫేమస్ బేకరీలో ఆహార పదార్థాల తయారీలో కల్తీ పదార్థాలు ఉపయోగంతో పాటు, నాణ్యత లోపించడంతో, బేకరీపై అధికారులకు ఫిర్యాదులు అందడంతో మున్సిపల్ అధికారులు తనిఖీలు చేశారు. మరో సారి బేకరీలో అమ్మే పదార్థాలలో నాణ్యత లోపిస్తే బేకరీని సీజ్ చేస్తామని మున్సిపల్ అధికారులు బేకరీ యాజమాన్యాన్ని హెచ్చరించారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు



నవతెలంగాణ-నంగునూరు
నంగునూరు మండల కేంద్రంలో జరుగుతున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు శుక్రవారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మంగువారి ధార్మిక సంస్థ చైర్మెన్ మంగు రాధాకిషన్ రావు స్వాగతం పలికారు. రఘునందన్ రావు, మంజుల దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం మిడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 50 శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రచ్చబండను ఏర్పాటు చేసి మిగిలిన రైతుల వివరాలు సేకరించి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన తో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, పేరాల తిరుపతి రావు, తుంగ కనకయ్య, మెతుకు రజినీకర్ రెడ్డి, అంబదాస్, రాజు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మి పూజలు చేసిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత శుక్రవారం చైర్మెన్ నివాసంలో వరలక్ష్మీ వ్రతం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. హుస్నాబాద్ పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండా లని ఆ అమ్మవారిని పూజించినట్లు ఆకుల రజిత తెలిపారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్

- కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ఘనంగా వరలక్ష్మి వ్రతం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం శ్రావణమాసం, మూలా నక్షత్రం, పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ అందరికీ శ్రావణ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ముత్తైదువులకు వాయినాలు ఇచ్చి ఆశీర్వాదం పొందారు.

మద్దూరులో ఘనంగా వరలక్ష్మీ వ్రతం



నవతెలంగాణ-మద్దూరు
వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని మద్దూరు మండల కేంద్రంలోని రామాలయంలో ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య, ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ అమ్మవారిని ఘనంగా అలంకరించి. ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - సిద్దిపేట
సంతోషిమాత దేవాలయములో వరలక్ష్మీ శుక్రవారం రోజున అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఉదయం నాలుగు గంటలకు అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనము ఇచ్చినట్లు తెలిపారు. సామూహిక కుంకుమార్చన, వ్రతకథ ఉద్యాపన పూజలో భారీగా భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మాజీ ధర్మకర్తల మండల సభ్యులు, కార్యనిర్వహణాధికారి ఏర్పాట్లు చేశారు.





వరాల తల్లిగా... విద్యాధరి అమ్మవారు

- విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం



నవతెలంగాణ -గజ్వేల్
శ్రావణమాస పర్వదిన సందర్భంగా శుక్రవారం విద్యాధరి అమ్మవారు వరలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం కలిసి రావడంతో భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు తమ పిల్లలకు అక్షర స్వీకారం చేయించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని క్షేత్రంలో అమ్మవారికి విశేష అభిషేకము, చండీహోమము, లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు తదితర వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మెన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి మూల నక్షత్ర విశేష పూజలకు వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య అంకురార్పణ చేయగా, శ్రావణ శుక్రవారం పర్వదిన సందర్భంగా వరాల తల్లిగా విద్యాధరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చినట్లు స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో క్షేత్రానికి చేరుకున్న భక్తులతో శంభూగిరి కొండలు, క్షేత్ర సముదాయం అమ్మ వారి నామస్మరణతో మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.